
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 142 | ది. 6-8-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 142 | Date : 6-8-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# చిన్న ఆసరా... పెద్ద అండ

- సంక్షేమంతో పాటు.. సాయంతోనే జీరో పావర్టీ సాధ్యం
- స్వచ్ఛంధంగా వచ్చిన వచ్చిన వాళ్లే మార్గదర్శులు
- మార్గదర్శిగా మారిన అవనిగడ్డ పారిశుధ్య కార్మికురాలు హేమలతను ప్రశంసించిన సీఎం
- బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే ముఖ్యం
- జీరో పావర్టీ 2029 నాటికి సాకారం - అదే మొదటి అడుగు
- ఆగస్టు 19 నుంచి పీ4 అమలు



**అమరావతి,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పేదరిక నిర్మూలనకు చేపడుతున్న జీరో పావర్టీ-పీ4 లక్ష్యం 2029 నాటికి సాకారం అవుతుందని.. ఇదే మొదటి అడుగు అవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో చేపట్టిన పీ4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. మంగళవారం సచివాలయంలో పీ4పై ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 19వ తేదీ నుంచి పీ4 అమలు చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు సీఎస్ విజయానంద్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కుటుంబరావు, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు హాజరయ్యారు. సమీక్షలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో భాగంగానే పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం. సమాజానికి తిరిగి ఇవ్వాలన్నదే ప్రధాన ఉద్దేశం. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. ఆ స్ఫూర్తితోనే అవనిగడ్డ నియోజకవర్గానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు పల్లెకుంట హేమలత మార్గదర్శిగా మారి ఓ వృద్ధురాలిని ఆదుకుంటున్నారు. స్పందించే మనస్సు ఉంటే... పేదల్ని ఆదుకునేందుకు మానవత్వం చూపుతూ ముందుకు వస్తారు. డబ్బుతో పాటు.. సాయం చేసే వారు కూడా మార్గదర్శులే. బంగారు కుటుంబాలకు కావాల్సింది ఎమోషనల్ బాండింగ్, చేయూత మాత్రమే. సీఎస్సార్ నిధులతో బిల్ గేట్స్, వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటుంబాలను ఆదుకోవటమే లక్ష్యంగా పీ4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**మార్గదర్శుల ఎంపిక స్వచ్ఛందమే..** "బంగారు కుటుంబాలను ఆదుకోవటంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా వాలంటరీగానే జరుగుతోంది. ఎక్కడా ఎవరిపైనా బలవంతం లేదు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదు. ఎవరినీ బలవంతం చేయొద్దు. మానవత్వం ఉండే వారే ఇందులో చేరతారు. మంచి కార్యక్రమాలను అడ్డుకునేందుకు కొందరు రాక్షసుల తరహాలో వ్యవహరిస్తారు. ప్రజల మనస్సుల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం, నీరు-మీరు ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. నేను ఇలాంటివి పట్టించుకోను. కొందరికి ఆర్థిక వనరులు ఉన్నా పేదల్ని ఆదుకోవడానికి మనస్సు రాదు. కొందరికి మనస్సు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. ఇలాంటి వారిని గుర్తించండి.. పీ4 వేదిక ఉందని చెప్పండి. ఆర్థిక అసమానతలు మరింతగా తగ్గాలి. ఇవి పెరిగితే సమాజానికి మంచిది కాదు. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే రేపు మార్గదర్శి కావచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు అదనపు సాయం పీ4 ద్వారా అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనను రేకెత్తించండి." అని సీఎం సూచించారు.

**ఉద్యమస్ఫూర్తిగా పీ4..** "ఇప్పటి వరకూ 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి అయింది. 1,03,938 మంది మార్గదర్శులను గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల బంగారు కుటుంబాలకున్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పిచాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్నచిన్న వ్యాపారాలను మరింత పెంచుకోడానికి అవకాశాలు కల్పించాలి. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవటంతో పాటు గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అలాగే ఫండ్ ఏ నీడ్ అనే అంశాన్ని కూడా పీ4 కార్యక్రమంలో పెట్టాం. ఈ కార్యక్రమం అమలును ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్షించుకుంటాం. ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ కార్యక్రమంలో వాలంటరీగా పాల్గొనవచ్చు. ప్రస్తుతం నేను కూడా మార్గదర్శిగా పేరు నమోదు చేయించుకుని 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. ఆ కుటుంబాల సంక్షేమం కోసం ప్రణాళికాబద్ధంగా వెళ్తాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఉత్తరాఖండ్ వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా తెలుగు ప్రజల్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చాం. బాధితుల్ని తీసుకువచ్చేందుకు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేశాం. వారిని ఇళ్లకు చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశాం. కర్నూలును వరదలు ముంచెత్తిన సమయంలో పిలుపు ఇవ్వగానే లక్షల మందిని ఆదుకున్నారు. మార్గదర్శుల్లో స్ఫూర్తే బంగారు కుటుంబాలకు ఆసరా" అని ముఖ్యమంత్రి అన్నారు.

## సినీ కార్మికుల వేతనాలు పెంచాల్సిందే - మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** సినీ కార్మికుల ఆందోళనపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. కార్మికులకు వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. ఢిల్లీ పర్యటన అనంతరం సినీ కార్మికులతో ప్రత్యేకంగా భేటీ అయి మాట్లాడుతా అని వెల్లడించారు. ప్రస్తుతం సినీ కార్మికుల ఆందోళనపై దిల్ రాజు చర్చిస్తున్నారని అన్నారు. ప్రతీ సినిమాకు టికెట్ల రేట్లు పెంచుకునేందుకు అవకాశం ఇస్తున్నాం.. నిర్మాతలు మొండిగా ఉండకూడదు. కార్మికుల డిమాండ్లను పరిగణలోకి తీసుకొని చర్చించి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ నేపథ్యంలో కొందరు నిర్మాతలు మెగాస్టార్ చిరంజీవిని కలిశారు. దగ్గుబాటి సురేష్ బాబు, అల్లు అరవింద్, సుప్రియ, మైత్రీ రవి భేటీ అయ్యారు. సినీ కార్మికుల బంద్ విషయంపై నిర్మాతలు చర్చించారు. కార్మికుల వేతనాల పెంపు వివాదం, యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ తీసుకున్న నిర్ణయాలను నిర్మాతలు చిరంజీవికి వివరించారు.

## ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు.. దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

**హైదరాబాద్, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక స్వయం ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్ణయం దేశ ఐక్యత, సమానత్వాన్ని బలోపేతం చేసే దిశగా వేసిన ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ చట్టం రద్దుతో జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా (జమ్మూకశ్మీర్, లడఖ్) విభజించారు. ఈ ఆరో వార్షికోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ఈ నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య సమానత్వాన్ని పెంపొందించిందని, జాతీయ సమగ్రతను మరింత బలపరిచిందని పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీతో చేతులు కలిపిన జగన్..?



**విజయవాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కు దగ్గరవుతోందా? ఆ పార్టీకి మద్దతు తెలుపుతుందా? రాహుల్ గాంధీకి మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం దేనికి సంకేతం..?

ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీని విభేదించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు ఆ పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. అదే సమయంలో సిద్ధాంత పరంగా వ్యతిరేకం అయిన బిజెపితో సన్నిహిత సంబంధాలు కొనసాగించారు. అయితే ఇప్పుడు రాహుల్ గాంధీతో జతకలవాల్సిన అనివార్య పరిస్థితి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఏర్పడింది.

**ఈవీఎంలపైనే అనుమానం..** 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి ఘనవిజయం సాధించింది. వై నాట్ 175 అన్న నినాదంతో బరిలో దిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్ తప్పలేదు. కేవలం 11 సీట్లకే ఆ పార్టీ పరిమితం అయ్యింది. అయితే టిడిపి ఇంతటి ఘన విజయానికి కారణం ఈవీఎం లేనని వైసిపి అనుమానిస్తోంది. దీనిపై గట్టి పోరాటమే చేస్తోంది. ప్రత్యేకంగా డిపాజిట్లు కట్టి మరి విచారణ కోరుతోంది. ఒకటి రెండుసార్లు ఎన్నికల కమిషన్ ముందు కూడా హాజరైంది. ఈవీఎంలపై అనుమానాలు, పోలింగ్ నాడు సాయంత్రం వరకు ఓటర్లు బారులు తీరడం వంటి వాటిని ఈసీ కి ఫిర్యాదు చేసింది. మాజీ మంత్రి రోజా లాంటి వారైతే ఈవీఎంల వైపే తరచూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. టిడిపి కూటమి విజయాన్ని.. ఈవీఎంల విజయం గా అభివర్ణిస్తున్నారు.

**ఎన్నికల నిర్వహణపై రాహుల్ గరం..** అయితే జాతీయస్థాయిలో ఇప్పుడు ఇదే అంశంపై గళం ఎత్తుతున్నారు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ సరైన చర్యలు తీసుకోవడం లేదని.. తన అనుమానాలు అలాగే ఉన్నాయని చెబుతున్నారు. దేశవ్యాప్తంగా కొత్త ఓటర్ల చేరిక వెనుక కుట్ర కోణం ఉందని మండిపడుతున్నారు. ఇదంతా నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణ తీరు బాగాలేదని ఉదహరిస్తూ చెబుతున్నారు రాహుల్ గాంధీ. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చాలా రకాల తప్పిదాలు జరిగాయని.. అనేక రకాల అనుమానాలు ఉన్నాయని చెబుతున్నారు రాహుల్. అయితే సార్వత్రిక ఎన్నికలతో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగాయి. తద్వారా ఏపీలో సైతం అక్రమాలు జరిగినట్లు రాహుల్ గాంధీ ఆరోపించినట్లు అయింది. దీంతో వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్టులు రాహుల్ గాంధీని సమర్థిస్తూ పోస్టులు పెడుతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి వైసిపి దగ్గరవుతుందా..? అన్న అనుమానాలు కూడా పెరుగుతున్నాయి.

**ఏపీలో ఎన్డీఏ మాత్రమే..** అయితే ప్రస్తుతం ఏపీలో ఎన్డీఏ కూటమి బలంగా ఉంది. కానీ ఇండియా కూటమికి కనీస ప్రాతినిధ్యం లేదు ఏపీలో. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏ కూటమిలో కూడా లేదు. ఒక విధంగా చెప్పాలంటే తటస్థ వైఖరితోనే ఉన్నారు. జాతీయస్థాయిలో రెండు కూటమిలతో సంబంధం లేకుండా.. టిడిపి తో పాటు జనసేన ను మాత్రమే ప్రత్యర్థిగా భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేయడం లేదు. దానికి కారణం తనపై ఉన్న కేసులే. ఒకవేళ జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ కు స్నేహ హస్తం అందిస్తే.. కచ్చితంగా ఆయనకు ఇబ్బందికరమే. మరి ఏం జరుగుతుందో...?

## రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు - రాష్ట్ర ఐటి శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**మల్కాజ్‌గిరి ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవరాల శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మండలంలోని అత్వెల్లిలో గల జిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాకంగా చేపట్టిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం శుభ సూచకమని అన్నారు. తదనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆహార భద్రత కార్డులు ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రేషన్ కార్డులు పొందుతున్న లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు గొప్ప వాళ్ళే సన్న బియ్యం తినేవారు, ప్రస్తుత పేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ కార్డుల పై ఒక్కొక్కరికి సుమారు 6 కేజీల చొప్పన సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత పాలకులు గత 10 సంవత్సరాలుగా అనేక మంది రేషన్ కార్డులకై ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు రేషన్ కార్డులు రాని వారు నేరుగా మీ-సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాలేదని నిరుత్సాహపడవద్దని, రేషన్ కార్డులు పంపిణీ రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 40,082 వేల కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని, పాత రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులను చేర్చడం, పేర్లు తొలగించడం వంటి మార్పులతో దాదాపు 82 వేల రేషన్ కార్డులను , మొత్తం 1 లక్ష 22 వేల కార్డులు పంపిణీ చేశారు, అతి త్వరలో ఇంకో 60 రేషన్ కార్డులను సిద్ధం చేసి, పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు.




In the Court of the
II Addl. Civil Judge
(Senior Division)
At Vijayawada
O.S. No. 32/2025

Between :-
1). Nunna Suseela
2). Korrai Sujatha
... Plaintiffs
And
Jujjavarapu Venkateswara Rao And Others ... Defendants

**D-2** : Jujjavarapu Hari Naga Srinivasa Rao, S/o. Venkateswara Rao, R/o. Block No. 4, Quarter No. 4, Chaitanya Nagar, K.Samudram Village, Warangal Dt.,

**D-5** : Jujjavarapu Dharma Teja Sai, S/o. Hari Naga Srinivasa Rao, R/o. D.No. 3-4-3, Rajaka Peta, Etukuri Vari Veedhi, Tenali Town & Mandal, Guntur Dt., Being Minor, Rep. by its Father/Natural Guardian, i.e. 2nd Defendant Jujjavarapu Hari Naga Srinivasa Rao.

పై నెంబరు దావాను, వాదులు, ప్రతివాదులపై Partition కోరుచూ దాఖలు చేసుకొని యున్నారు. సదరు దావాలో 2, 5 ప్రతివాదులకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనని కారణంగా కోర్టు వారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది. 2-9-2025వ తేదిన ఉదయం గం. 10-30 లకు 2, 5 ప్రతివాదులు స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెల్పుకొనవలెను.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**Allu Krishna Kishore**
Advocate for Plaintiffs
Suryaraopet, Vijayawada-2
Cell No. 9440174040.
4-8-2025


## ఈచదువు నాతోని అయితలే..
# చనిపోతున్నా...

- అర్థం కాని చదువు.. ఆగిన జీవితం
- ఇంటర్ విద్యార్థిని బలవన్మరణం
- పుట్టిన రోజుకు మూడు రోజుల ముందే తనువు చాలించిన విద్యార్థిని



**వరంగల్,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** 'ఈ చదువు నాకు అర్థం ఐతలే. ఎంత కష్టపడ్డా రావట్లేదు. మీకు చెప్తే మీరు అర్థం చేస్కుంటలేరు. నాకు టెన్షన్ ఐతాంది. మైండ్ వోతాంది. నేను చదువుకుందాం అనుకున్న గ్రూపు మీరు ఒప్పుకోలె. మీకిష్టమైన గ్రూపు నాతోని ఐతలే. ఏం అర్థం కాక మధ్యలో నలిగిపోతున్న. ఇంత తక్కువ మార్కులు వస్తుంటే మీరు తట్టుకోలేరు. అందుకే చనిపోతున్నా' అంటూ ఇంటర్ విద్యార్థి ఉసురు తీసుకుంది. ఆ తల్లిదండ్రులకు గుండెకోత మిగిల్చింది. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన మిట్టపల్లి కుమార్, కవిత దంపతులు పెద్ద కుమార్తె శివాని. ఈఏడాది ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేర్పించారు. మరో మూడు రోజులైతే ఆమె పుట్టిన రోజు రాబోతోంది. ఇంతలోనే ఈ ఘటన జరగడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. హనుమకొండ జిల్లా నయీంనగర్‌లోని ఓ ప్రైవేట్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న మిట్టపల్లి శివాని(17) ఆదివారం ఉదయం ఆత్మహత్య చేసుకుంది. తెల్లవారుజామున నాలుగు గంటలకు స్నానానికి వెళ్లిన ఆమె ఎంతసేపయినా కనిపించకపోవడంతో.. ఆమె స్నేహితురాలు కళాశాల సిబ్బందికి విషయం తెలిపింది. అనంతరం శివానిని ఎంజీఎం ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం అప్పటికే మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న శివాని తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థి సంఘాలు శివాని మృతికి యాజమాన్యమే కారణమని కళాశాల ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. తండ్రి మిట్టపల్లి కుమార్ మాట్లాడుతూ.. తెల్లవారుజామున నాలుగు గంటలకు ఘటన జరిగితే తనకు 8:50 గంటలకు కాల్ చేశారని.. తమ అనుమతి లేకుండా శివానిని ఆస్పత్రికి తరలించారన్నారు. తన కూతురుకు తెలుగు రాకపోయినా తెలుగులో సూసైడ్ నోట్ ఎలా రాస్తుందని ప్రశ్నించారు. కళాశాల సిబ్బంది వేధింపులతోనే తమ కూతురు ఆత్మహత్య కు పాల్పడిందని, సూసైడ్‌నోట్ కూడా కళాశాల యాజమాన్యం సృష్టించిందని ఆరోపించారు. హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్, ఎస్సై కిశోర్‌కుమార్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. శివాని తండ్రి మిట్టపల్లి కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హనుకొండ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్ తెలిపారు.

### కంటతడి పెట్టించిన సూసైడ్ నోట్..

'మమ్మీ.. చెల్లిని బాగా చదివించండి. మంచి కాలేజీలో మంచి గ్రూప్ తీసుకోమను. నాలాగా అర్థం కాని చదువు వద్దు. దాన్ని మంచిగా చదివించి మీరు మంచిగా ఉండండి. కాలేజీలో జాయిన్ చేసే ముందు ఎవరినైనా కొంచెం అడిగి జాయిన్ చేయండి. చెల్లి నువ్వు కూడా మంచిగా చదువుకోవే.. ఆ చదువు నాకు అర్థం ఐతలే. మీకు చెప్తే మీరు అర్థం చేస్కుంటలేరు. నాకు మొత్తం టెన్షన్ ఐతాంది. మైండ్ వోతాంది. మీరు చెప్పిన చదువు నాతోని ఐతలే. నేను చదువుదాం అనుకున్న చదువుకు మీరు ఒప్పుకోలే. చివరికి నాకు చావే దిక్కు అయ్యింది. ఏం అర్థం కాక మధ్యలో నలిగిపోతున్న. ఈసంవత్సరం అంటే మీరు ఫీజు కట్టారని ఏదోలా కింద మీద పడి ఉన్న. ఇగ నాతోని కాదు. నేను వెళ్లిపోతున్న నాకు ఇంత తక్కువ మార్కులు రావడం నేను, మీరు తట్టుకోలేరు. అందుకే చనిపోతున్నా. అందరూ జాగ్రత్త. మంచిగా ఉండండి. ఈఒక్క సంవత్సరం కూడా మీకోసమే చదివిన. అయినా నాతోని అయితలే. ఎంత కష్టపడ్డా రావడం లేదు. అందరూ జాగ్రత్త' అని శివాని రాసిన సూసైడ్ నోట్ చదివిన వారందరూ కంటతడి పెట్టుకున్నారు.

## మామునూరు ఎయిర్ పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ
- వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధి పనులు, ఎయిర్ క్రాఫ్ట్ కార్యకలాపాలను వేగవంతం చేయాలంటూ కేంద్ర మంత్రిని కలసి వినతి పత్రం అందజేసిన ఎంపీ ఎమ్మెల్యేలు



**వరంగల్/న్యూ ఢిల్లీ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే, పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు.

# ప్రజల చేతుల ప్రభుత్వం



**తిరువూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ప్రజల చేతుల ప్రభుత్వం దేశంలో మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ అవగాహన ర్యాలీ పట్టణంలో సుగాలి కాలనీలో ఆర్డీవో మాధురి మున్సిపల్ కమిషనర్ మనోజ ఎమ్మార్వో ప్రభుత్వ సిబ్బందితో కలిసి నిర్వహించారు ఆర్డీఓకే మాధురి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సప్ గురించి వివరించారు మీకు ప్రభుత్వం పథకాలతో ఏది కావాలన్నా వాట్సప్ గవర్నెన్స్ హాయ్ అని పెడితే మీకు కావాల్సిన సర్టిఫికెట్లు ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరకుండా క్షణాల్లో మీ పని అయితే విధంగా పనులు జరుగుతాయని ఆర్డిఓ వివరించారు

# విదేశాల్లో గజ ఈత పోటీలకు ఎంపికైన చిన్నారులకు బొల్లా రాజేష్ ఆర్థిక సాయం



**పెడన,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** గజ ఈత పోటీలలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఎం తులసి చైతన్య తాను అవార్డులు పొంద టమే కాకుండా తన కుమార్తె, ఇద్దరు చిన్నారులను ఈత కొట్టడంలో మంచి ప్రావీణ్యాన్ని నేర్పించడంతో ఆ ముగ్గురు చిన్నారులు విదేశాలలో ఈతల పోటీలలో అతి లోతైన సరస్సులో సుమారు ఐదు కిలోమీటర్లు ఎంపిక కావడం వల్ల విదేశాలకు వెళ్లే స్తోమత లేకపోవడంతో సమాచారం తెలుసుకున్న వారికి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం కింద నగదును అందించామని గూడూరు మండలం ఆకుమర్రు గ్రామ టిడిపి నాయకులు బొల్లా రాజేష్ తెలిపారు. ఈ మేరకు నగదును ఆ ముగ్గురు చిన్నారులకు స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో అందించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో ఇటువంటి చిన్నారులను ప్రోత్సహించాలని తెలపడంతో గతంలో పెడన నియోజవర్గంలో ఉండి విజయవాడలో స్థిరపడిన మోత్కూరి తమోగ్న 5 సంవత్సరాల మన్నెం నాగసాయి ఆశ్రిత 5 సవత్సరాల తిన్నలూరి ఆర్యానికి 5సం" జర్మనీ( లండౌ ) నుండి అష్టియా (బెంజంజు ) బోడిన్సీ సరస్సు అతిపెద్ద లోతైన సరస్సు 5 కిలోమీటర్ల ఈత కొట్టడానికి ఈ చిన్నారులు వెళ్ళటంతో తెలుగువారిగా గర్విస్తూ ఈ ముగ్గురు చిన్నారులు విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. అతి చిన్న వయసులోనే ఇటువంటి సాహస కృత్యాలు చేస్తున్న ఈ చిన్నారులకు ఆర్థిక సహాయం చేస్తున్నందుకు గర్విస్తున్నానని అన్నారు

# ముఖ్యమంత్రిని కలిసిన హజ్ కమిటీ సభ్యులు



**తిరువూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** హజ్ కమిటీచైర్మన్ మహమ్మద్ హసన్ భాష మరియు హజ్ కమిటీ డైరెక్టర్స్ షేక్ అబ్దుల్ హుస్సేన్ మరియు 12 మంది డైరెక్టర్ తో సహా సీఎం చంద్రబాబు ని కలవడం జరిగింది హజ్ కమిటీ వేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మాకు గాను విజయవాడలో హజ్ హౌస్ నిర్మించవలసిందిగా మరియు హజ్ వెళ్లే ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు మేనిఫెస్టోలో పెట్టిన హామీ నీ తప్పకుండా నెరవేర్చాలని మక్కా యాత్రికులు ఆజ్ కు వెళ్ళుటకు విజయవాడలో కూడా రీ ఎంబ్రేషన్ పాయింట్ పెట్టినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ విజయవాడ హజ్ హౌస్ అతి త్వరలో నిర్మింపజేయాలని కోరడం జరిగింది దీనికి ముఖ్యమంత్రి స్పందిస్తూ తూచా తప్పకుండా అన్ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ముఖ్యమంత్రి ని కలిసి వి నైతి పత్రం అందజేయడం జరిగింది

# కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సత్కారం



**విజయవాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఈ రోజు బందరు రోడ్, గవర్నర్ పేట, విజయవాడ లో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయం నందు చదువుకుని కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి గారు ముఖ్య అతిథిగా విచేసి అభ్యర్థులను దుశాలువ, జ్ఞానపికలతో సత్కరించారు. ఆమె మాట్లాడుతూ ఇటీవల విడుదలైన ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలలో ఠాగూర్ గ్రంథాలయం నందు చదువుకుని 13 మంది విద్యార్థులు ఎంపిక అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. వారు ఎంతో కష్టపడి తమ కుటుంబ సభ్యులను, తోటి విద్యార్థులను, గ్రంథాలయ సిబ్బంది అందరినీ గర్వపడేలా చేశారు అని అన్నారు. వారు ఇక్కడితో కాకుండా ఇంకా ఉన్నత స్థానానికి చేరాలని కోరుతున్నాను అన్నారు. అభ్యర్థులు మాట్లాడుతూ ఈ గ్రంథాలయం తమకు ఎంతగానో ఉపయోగపడింది అని, ఇక్కడ చదువుకోవటానికి చాలా సౌకర్యంగా ఉంటుంది అని, కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా దక్కుతుంది అని అన్నారు. నిరాశ పడకుండా ప్రిపరేషన్ చేస్తూ వెళ్తే ఎన్నటికైనా మనకి సరైన ఫలితం వస్తుంది అని పేర్కొన్నారు. బి.ప్రదీప్, పి.శ్రీనివాస్, జే.వెంకటయ్య, బి. నాగరాజు, జీ.సురేంద్ర బాబు,యన్.పృథ్వీ, ఎస్.కెహలీమ, ఏ.మహేష్ సిహెచ్ గోపి, కె. వాసంతి, కె. సుష్మా శ్రీ, బి. అలివేలు, యం. బాల య్య లు మొత్తం 13 మంది ఎంపిక అయ్యారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర యాప్) పై అవగాహన కల్పించండి..

● ఒక్క నెంబర్ (95523 00009) తో 200 కు పైగా సేవలు ● దేశంలో తొలిసారిగా మన రాష్ట్రంలోనే ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ






**విజయవాడ, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** డిజిటల్ సేవలలో భాగంగా అందుబాటులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ అన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వంలో భాగంగా అందుబాటులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర యాప్) పై సచివాలయ అధికారులు,సిబ్బందితో అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మంగళవారం బందర్ రోడ్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ను తీసుకురావడం జరిగిందని, దీనిలో భాగంగా ఒక్క నెంబర్ తో 26 శాఖలకు చెందిన 200కు పైగా సేవలు ప్రతి పౌరునికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మనమిత్ర వాట్సాప్ నంబర్ 95523 00009 అవగాహన కల్పించాలన్నారు. మనమిత్ర – వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా నేటి నుండి ప్రతి నెల 5వ తేదీన జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ర్యాలీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒకవేళ ఆరోజు సెలవు రోజైతే మరుసటి రోజు నిర్వహిస్తామన్నారు. అవగాహన ర్యాలీలో గ్రామ,వార్డ్ సచివాలయాల విఆర్వోలు, విలేజ్ సర్వే అసిస్టెంట్లు, వార్డు రెవెన్యూ సెక్రటరీలతోపాటు, అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ అసిస్టెంట్లు,వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలు కూడా ఈ ర్యాలీలో పాల్గొని అవగాహన కల్పిస్తార న్నారు. జిల్లాలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతినెల నిర్వహించే ర్యాలీలను పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ లక్ష్మీశా అన్నారు. ఈ ర్యాలీ డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించారు.అవగాహన ర్యాలీలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి. జ్యోతి ఉన్నారు.

# విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేసి స్మార్టు మీటర్ల బిగింపు ఆపాలి

**కాకినాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వివిధ రూపాల్లో వేస్తున్న విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని,ఇళ్ళకు స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని డిమాండు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళనల్లో భాగంగా కాకినాడ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు జె వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాజ్ కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, రైతు కూలీ సంఘం నాయకులు బొచ్చా ఏసు తదితరులు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో విద్యుత్ లేకుండా మానవ జీవనం సాగించలేమని అందువల్ల కార్పొరేట్ల కన్ను విద్యుత్ రంగంపై పడిందన్నారు.దేశభక్తి గురించి ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు అదానీ లాభాల కోసమే విద్యుత్ సంస్కరణల చట్టం చేసారని విమర్శించారు. అదానీ ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తూ షరతులు విధించారన్నారు. జగన్ ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలు కూటమి ప్రభుత్వం రద్దు చేయకుండా బీజేపీకి వంతపాడుతున్నారని విమర్శించారు.ఎన్నికల ముందు స్మార్టు మీటర్లు బద్దలు కొట్టాలని పిలుపునిచ్చిన టీడీపీ నాయకులు ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం చంద్రబాబు 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటం గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల ఆందోళన గమనించి విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని, ఇళ్ళకు స్మార్టు మీటర్ల బిగింపు ఆపాలని డిమాండు చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమం తీవ్రతరం అవుతుందని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా స్మార్టు మీటర్ ఏర్పాటు చేసుకున్న ఒక వినియోగదారుడు



తన అనుమతి లేకుండానే స్మార్టు మీటర్ బిగించారని,వందల్లో వచ్చే బిల్లు ఇప్పుడు వేలల్లో వస్తుందన్నారు. ధర్నా అనంతరం విద్యుత్ శాఖ కమర్షియల్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, బంగారు సత్యనారాయణ, శ్రీపాదం సత్తిబాబు, వట్టికూటి నాగబాబు, మైల అప్పలరాజు, దేవా, ఎఐటియుసి నాయకులు అనిల్ కుమార్, అబ్బులు, కాటూరి రాజు, జాన్ బాబు, వెంకటేష్, కాల్దారి ప్రసాద్, కృష్ణ, రాజు, మహిళా సమాఖ్య నాయకురాలు భవాని, పిఓడబ్ల్యు నాయకురాలు దుర్గాదేవి, రైతు కూలీ సంఘం నాయకులు ప్రసాద్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు, సిఐటియు నాయకులు దువ్వ శేష బాబ్జీ, మలక వెంకటరమణ,మేడిశెట్టి వెంకటశరమణ, సిహెచ్ విజయ్ కుమార్,ఆర్. తలుపులమ్మ, ఎం.హరనాథ్,నాగాబత్తుల సూర్యనారాయణ, పలివెల వీరబాబు, ఎఐసిసిటియు నాయకులు చిన్నబిల్లి నాగేశ్వరరావు,ఐద్వా నాయకురాళ్ళు భూలక్ష్మి,లోవ తదితరులు పాల్గొన్నారు.

# ఏడు లక్షల నిధులు 150 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణంనకు శ్రీకారం

● గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు

**విస్సన్నపేట,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో 150 మీటర్ల సిసి రోడ్లు నిర్మాణంకు 7 లక్షల రూపాయలు నిధులతో పనులు ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, విస్సన్నపేట వైసీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, వార్డ్ మెంబర్ కోట పుల్లారావు, వైసిపి నాయకులు రామవరపు శ్రీనివాసరావు, కోట శ్రీను,దుర్గ, ఎస్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కులమత రాజకీయాలకు అతీతంగా గ్రామపంచాయతీ పరిధిలో తాము సేవలందిస్తున్నామని శానిటేషన్ వీధిలైట్లు ఏర్పాటు ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే లక్ష్యంగా నిరంతరం ప్రజలతో మమేకమై ఉంటున్నామన్నారు. వైసీపీ మద్దతుతో గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన తనకు విసన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని తమ ఆశీస్సులు అందించి గెలిపించినందుకు రుణపడి ఉంటాను అని గ్రామ సర్పంచ్ అన్నారు. అన్నారు. అక్క చెల్లెమ్మలు అవ్వ తాతలు, అన్నలకు తమ్ములకు బాబాయిలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. చీకటి అంచున వెలుగు ఉంటుందనేది ఎంత నిజమో ఓటమి కొన చివర గెలుపు ఉంటుందని మనం మంచి చేస్తే ప్రజలు మనలను గుర్తిస్తారని అందరూ బాగుండాలి



వారందరి సంతోషాలను మనం పాలుపంచుకోవాలని నాయకుడనే వాడు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలకు సేవ చేసే ఆలోచనలో ఉండాలని వారి ఆశీస్సులే మనకు గుర్తింపు అని వైఎస్ జగన్మోహన రెడ్డి అంటూ ఉంటారన్నారు. రాబోయే ఎన్నికలలో విస్సన్నపేట గ్రామపంచాయతీ పరిధిలో వార్డు, ఎంపీటీసీ, జడ్పిటిసి వైసిపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అధిష్టానం ఎవరిని నిలబెట్టిన వారి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. జడ్పిటిసి ఎంపీపీ గ్రామపంచాయతీ సింహాసనాలపై వైసీపీ జెండా ఎగిరేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

# చింగలూరి హేమలత వైద్య ఖర్చులకు కమ్మవారి ఐక్య సేవాసమితి ఆంధ్రప్రదేశ ఆర్థిక చేయూత

-గత ఐదు సంవత్సరాలలో 246 మంది నిరుపేదలకు కోటి రూపాయల ఆర్థిక సహాయం పరుచూరి రామకృష్ణ

**హనుమాన్ జంక్షన్,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామానికి చెందిన చింగలూరి హేమలత కు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో, కాలు చెయ్యి పనిచేయకుండా పోయాయి, ఆర్థిక ఇబ్బందుల వలన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నామని సమితికి విజ్ఞప్తి చేయగా కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 30336 రూపాయలు చెక్కును, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ, సమితి గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్ స్వయంగా హేమలత ఇంటికి వెళ్లి చెక్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ సమితి ద్వారా ఇది 246 వ సేవా కార్యక్రమమని ఐదు సంవత్సరాలలో 246 మంది నిరుపేదలకు సమితి ద్వారా కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలియజేశారు. సమితి ద్వారా ఉచిత వైద్య శిబిరాలు, వృద్ధాశ్రమాలలో వృద్ధులకు మౌలిక సదుపాయాలు, ఆహారం పండ్లు మందులు అందజేస్తున్నట్లు పరుచూరి రామకృష్ణ తెలియచేశారు. ఈ సందర్భంగా సమితి గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ సమితి



ద్వారా నిరుపేద విద్యార్థులకు, పేదరికంతో వైద్యం చేయించుకోలేని వారికి, అత్యవసర పరిస్థితులలో కుల మతాలకతీతంగా మందులు, ఆహారం పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సహాయ కార్యదర్శి పొట్లూరి శ్రీ సత్య పణింద్ర కుమార్, వీరమాచినేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు అమృతంతో సమానం - ఐసిడిసి సూపర్వైజర్ ఉషారాణి..

**పెనుగంచిప్రోలు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** చిల్లకల్లు ప్రాజెక్టు ,ఐసిడిఎస్ సిడిపిఓ సరళ ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఉషారాణి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గ్రామంలో 1 వ అంగన్వాడీ 11 వ అంగన్వాడీ కేంద్రాలలో మరియు మండలం లోని లింగగూడేం గ్రామం లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిడ్డ పుట్టిన వెంటనే అరగంటలోపు ముర్రుపాలు పట్టించాలని గర్భవతులకు బాలింతలకు సూపరవైజర్ ఉషారాణి వివరించడం జరిగింది. బిడ్డకు తల్లిపాలు అమృతం తో సమానం అన్ని అన్నారు,బిడ్డకు తల్లిపాలు ఇవ్వటం వలన



తల్లి ప్రసవం నుండి వేగంగా రికవరీ అవుతుంది. తల్లులలో క్యాన్సర్ డయాబెటిక్ స్థూలకాయం వచ్చే ప్రమాదాలను తగ్గిస్తుంది తల్లిపాలు ఇవ్వడం వల్ల డబ్బు ఆదా అవుతుంది మరియు తల్లిపాలు సులభంగా జీర్ణం అవుతాయి తల్లిపాలే బిడ్డకు జీవనాధారం, తల్లిపాలకు సరి రావు మరి ఇతర ఆహార పదార్థాలు, బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వటం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని గర్భవతులకు బాలింతలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, అత్తలు, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు, పాల్గొన్నారు..

# విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి

● స్మార్ట్ మీటర్లు తొలగించాలి ● పుల్లూరు విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద రైతు సంఘం నేతలు ధర్నా




**మైలవరం,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను తొలగించాలని కోరుతూ మైలవరం మండలం పుల్లూరు విద్యుత్తు సబ్ స్టేషన్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆ సంఘ నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంఘం మైలవరం మండలం అధ్యక్ష,కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి మాట్లాడుతూ అదాని విద్యుత్తు స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నార ని అన్నారు.మోడీ ప్రభుత్వ ఆదేశాలతో గత వైసీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ఒప్పందాలు చేసుకుందని అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపారన్నా రు.స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలగొట్టాలని పిలుపు నిచ్చిన తెదేపా నాయకులు మరల ఇప్పుడు అవే మీటర్లను బిగిస్తున్నారని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం ప్రజలను మోసం చేయడమేనని పేర్కొన్నారు. తక్షణమే సర్దుబాటు చార్జీలు రద్దుచేసి బిల్లులను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు చిలుకూరు సుబ్బారెడ్డి, వజ్రాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రావూరి రమేష్ బాబు, లంక వెంకటేశ్వరరావు, కోటయ్య, బొర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు తక్షణమే ప్రభుత్వం నిలుపుదల చేయాలి



**తిరువూరు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** బోసుబొమ్మ సెంటర్లో స్మార్ట్ మీటర్లు తక్షణమే నిలుపుదల చేయాలని ధర్నా చేపట్టిన సీపీఐ,సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు.ప్రతిపక్షంగా ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పగలకొట్టమని చెప్పిన టిడిపి మంత్రి నారా లోకేష్..ఇప్పుడు అదే ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించడం అన్యాయమన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు.. వ్యాపార సదుపాయాలకు బిగించిన స్మార్ట్ మీటర్లు తొలగించాలి.. సిపిఎం టౌన్ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు నాట్లు, డ్రైన్లు, గోతులు పడ్డ రోడ్ల వద్ద కూర్చోవడం కాదు..దాదాపు 2,500 వందలకు పైగా షాపుల్లో స్మార్ట్ మీటర్లు బిగించారు.ఇక్కడ కూర్చొని స్మార్ట్ మీటర్లు తీసేయాలని దమ్ము, ధైర్యం ఉంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు చెప్పాలి..తిరువూరు ఎమ్మెల్యే ప్రజా సమస్యల్ని గాలికోదిలేసారు.ఓట్లేసిన ప్రజల కోసం టీడీపీ పాలకులు పని చేయడం లేదు.ప్రజానీకానికి వ్యతిరేకంగా పనిచేసిన హిట్లర్ లాంటివారే మట్టికలిసి పోయారు..స్మార్ట్ మీటర్లు తొలగించే వరకు ఈ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందన్నారు..

# మంగళాపురం పిఎసిఎస్ కు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు..



**చల్లపల్లి/అవనిగడ్డ:ఆగష్టు 5 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం మంగళాపురం పిఎసిఎస్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు సొంతంచేసుకుంది. అత్యుత్తమ సేవలందించి 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి గాను బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డుకు మంగళాపురం పిఏసిఎస్ ఎంపికైంది. ఆప్కాబ్ 62 వ వార్షికోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు సహకార శాఖా మంత్రి కింజరపు అచ్చెంనాయుడు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు చేతుల మీదుగా కె డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, కె డీ సీ సీ బ్యాంక్ సీ ఈ ఒ ఎ .శ్యామ్ మనోహర్ తదితర ప్రముఖుల సమక్షంలో ,సభికుల హర్షధ్వానాల మధ్య మంగళాపురం పి ఎ సి ఎస్ సిఈఓ చంద్ర రవికుమార్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్నారు.మంగళాపురం పిఏసిఎస్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు సొంతం చేసుకోవడం పట్ల పలువురు అధికార అనధికార ప్రముఖులు, రైతులు హర్షం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ సిఈఓ చంద్ర రవికుమార్ ను అభినందించారు.

# తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాల బీజేపీ ఇన్చార్జిగా కుండల



**కాకినాడ, ఆగష్టు 5 (వార్తాప్రభ) :**వచ్చే 2029 ఎన్నికల్లో సంస్థాగతంగా భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అడుగులు వేస్తుంది అందులో భాగంగా కాకినాడ జిల్లాలోని తుని ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జిగా కుండల సాయికుమార్ను కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు నియమించారు. తుని, ప్రత్తిపాడు నియోజక వర్గాల ఇన్చార్జిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన కుండల జిల్లా కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపడుతూ అదనంగా ఈ రెండు నియోజకవర్గాలను అప్పగించారు. ఈ సందర్భంగా కుండల సాయి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తానని కాషాయ జెండాను రెపరెపలాడిస్తానని ఆయన అన్నారు. ఈ పదవి రావడం పట్ల జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఇతర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పుణ్యోత్సవం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుంది

**శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవంలో రవి యాదవ్**



**శేరిలింగంపల్లి,ఆగష్టు 5 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో గల తారానగర్ లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు ఉత్సవంలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్,బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులతో కలసి ప్రత్యేక పూజలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రవియాదవ్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదాలు మన తారానగర్ ప్రజలందరికీ సమృద్ధిని,ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను, ఈ పుణ్యోత్సవం ద్వారా మన సామాజిక ఐక్యత మరింత బలపడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కే.ఎన్.రాములు,రవి కుమార్,గడ్డం శ్రీనివాస్,శ్రీకాంత్ యాదవ్,సాయి నందన్ ముదిరాజ్,స్వామి ముదిరాజ్,శంకర్,సురేష్,వడ్డే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్ మండల కేంద్రంలో మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సభ

**రెండవసారి అధ్యక్ష కార్యదర్శులుగా వేల్పుల భాస్కర్, గుండేటి వెంకట రాములు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, మండల కేంద్రంలో మంగళవారం నాడు మాదిగ ఐక్యవేదిక రెండవ నిర్మాణ సమావేశం ఐక్యవేదిక అధ్యక్షులు వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది "ఈ కార్యక్రమానికి అతిథిగా అంబేద్కర్ వాది న్యాయవాది మారపాక రమేష్ పాల్గొని మాట్లాడుతూ, మండల స్థాయిలో ఐక్యవేదిక ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అని ,జాతి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించడం ఆనందదాయకం అని, అంబేద్కర్ ఆలోచన విధానంలో కొనసాగుతూ రాజ్యాంగ రక్షణ కోసం మహనీయుల ఆశయ వ్యాప్తి కోసం కృషి చేయాలని, జాతి ఐక్యత కోసం మరింత పాటుపడాలని, సమాజంలో రాణించాలంటే తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని అన్నారు, అనంతరం మాదిగ జిల్లా నాయకులు చదలవాడ సూరి మాట్లాడుతూ, సమాజంలో మన జాతిపై జరుగుతున్న వివక్షపై పోరాడాలని ,ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలని అన్నారు, ఈ కార్యక్రమంలో న్యాయవాది కాటూరి సంజీవరావు ,ఐక్యవేదిక ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ ,అంకి శెట్టి రామకృష్ణ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు ,సహాయ కార్యదర్శులు కేసు పాక వెంకటేశ్వర్లు గుండేటి ఆదినారాయణ ,గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, మురిపిటి రాములు ,కోండ్రు వెంకటేశ్వర్లు ,కాకటి బాబు ,కత్తి కృష్ణ, , తదితరులు పాల్గొన్నారు

## చరిత్ర చిహ్నాలను కాపాడండి

**పురావస్తు అధికారులకు సురేష్ విజ్ఞప్తి**




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 05 (వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణకు గురైన పురావస్తు రక్షించాలని తద్వారా చరిత్ర చిహ్నాలను భవిష్యత్ తరాలకు అందించాలని పురావస్తు శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు కొండపల్లి మున్సిపాలిటీ జనసేన అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్. స్వయంగా పురావస్తు శాఖ కార్యాలయమే ఆక్రమణకు గురైందని దానిపైన కూడా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవటం తీవ్ర సోచనీయం అని అన్నారు. వెంటనే దీనిపై అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాని తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకతీతంగా ఉత్సవాలు జరుపుకోవాలి.

**ఫలహార బండి ఊరేగింపు లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి,ఆగష్టు 5 (వార్తాప్రభ ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.విలేజ్ కమిటీ వారు కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..అంగ రంగ వైభవంగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించుకోవడం సంతోషకరమని తెలిపారు.ఊరేగింపును కుల మతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్,అధ్యక్షులు సోమయ్య యాదవ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,కమిటీ జెనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాస్,పాశం రాజు,అధ్యక్షులు మేకల కృష్ణ,ప్రణయ్ ముదిరాజ్,బయ్య మల్లేష్ గౌడ్, శ్రీనివాస్,సూర్య రాథోడ్,పిల్లి అనిల్,రవి,నవీన్ గౌడ్,విలేజ్ కమిటీ మెంబర్స్,స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కెరటం రాగాల ఆనంద్

**● సామాజిక ఉద్యమాలలో చురుకైన భూమిక ● మహా ఎంఆర్పిఎస్ యువ నాయకుడిగా● దళిత-బహుజన హక్కుల సాధనలో అవిరళ కృషి ● నమ్మిన సిద్ధాంతంకై పోరుమార్గం ● కమిట్మెంట్ లీడర్ గా పేరొందిన రాగాల ● ఆయన సేవలు గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ ● డా.బాబు జగ్జీవన్ రామ్ అవార్డుకు ఎంపిక ● హర్షం వ్యక్తం చేసిన దళిత నాయకులు-అభినందించిన ఆత్మీయులు**






**కుత్బుల్లాపూర్ ఆగస్టు 5, (వార్తాప్రభ) :** దళిత-బహుజన హక్కుల సాధనలో అలుపెరుగని పోరాటం చేస్తున్న యువ నేత, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ఎంతటి కష్టాన్ని అయినా భరిస్తూ పనిచేసే కమిట్మెంట్ నాయకుడు ఆయన. ఓ వైపు జర్నలిస్ట్ గా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజా మన్ననలు అందుకుటూ తన వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ తన జాతి హక్కుల సాధనకై సుదీర్ఘ కాలంగా పోరు బాటలో పయనిస్తున్నాడు యువనేత రాగాల ఆనంద్ కుమార్.మహా ఏంఆర్పిఎస్ నాయకుడిగా:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం అల్లూరి సీతా రామరాజు నగర్ లో రాగాల శ్రీరాములు -పుష్పవతి దంపతులకు జన్మించిన ఆనంద్ కుమార్ చిన్నతనం నుండే అన్యాయాన్ని ఎదిరించే నైజం గలవాడు.బోలా శంకరుడిలా మనసులో ఏది దాచుకోకుండా మాట్లాడే ఆయన ఎదుటి మనిషి ఎంతటి స్థాయిలో వున్నా ముక్కు సూటిగా మాట్లాడి అన్యాయాన్ని ప్రశ్నించే ధీరత్వం గల యువ నేత ఆనంద్. చిన్ననాటి నుండి సామజిక వివక్షను ఎదుర్కొన్న ఆయన దళిత-బహుజన ఆత్మ గౌరవ ఉద్యమల పట్ల ఆకర్శితుడయ్యాడు.క్రమానుగతంగా ఉద్యమ నాయకుడు ముత్యపాగ నర్సింగ్ నాయకత్వంలో మాదిగ హక్కుల సాధనకై స్థాపించిన మహా ఏంఆర్పిఎస్ లో రాగాల సుదీర్ఘకాలంగా క్రియాశీలకంగా పని చేస్తున్నాడు. సంఘం మీడియా ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టి తమ ఉద్యమ ఎజెండా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక భూమిక పోషిస్తున్నాడు.డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ అవార్డుకు ఎంపిక:మహా ఎంఆర్పిఎస్ ఉద్యమ ప్రస్థానం లో యువ నాయకుడిగా, మీడియా ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాగాల ఆనంద్ కుమార్ ఉద్యమ ప్రస్థానాన్ని, దళిత-బహుజన చైతన్యంలో ఆయన శ్రమను, త్యాగాన్ని గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ గౌరవ సూచికంగా బాబు డాక్టర్ :బాబు జగ్జీవన్ రామ్ అవార్డుకు ఎంపిక చేసారు. మంగళవారం బహుజన సాహిత్య అకాడమీ కేంద్ర కార్యాలయంలో సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాదక్రిష్ణ చేతుల మీదుగా ఆనంద్ కు అవార్డును అందజేశారు.ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సామజిక ఉద్యమాలలో ఉరకలెత్తే ఉత్సాహంతో పనిచేస్తూ యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తున్న రాగాల ఆనంద్ కు అవార్డు రావడం పట్ల మహా ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు,దళిత సంఘాల నాయకులు,ఆయన శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## ప్రజల సహకారంతో మాత్రమే పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించగలం.

**కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,ఆగష్టు 5 (వార్తాప్రభ ):**చందానగర్ డివిజన్ పరిధిలో చందానగర్ మున్సిపల్ కమిషనర్ శశికళ, శానిటేషన్, ఎంటామాలజి అధికారులతో కలిసి చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మన్ సున్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు..చందానగర్ వేముకుంట కాలనీ పాదయాత్ర చేపట్టారు..వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులపై ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కమిషనర్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు.రోడ్లపై,ఇళ్ల ముందు చెత్త వేయకుండా,స్వచ్ఛ పారిశుధ్య ఆటోలలోనే చెత్తను వేయాలని ప్రజలను కోరారు.పారిశుధ్య కార్మికులు విధులకు రాకపోతే లేదా ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని తెలిపారు..చెత్త పేరుకుపోతే జిహెచ్ఎంసి ఆన్లైన్ నంబర్కు ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటారని వెల్లడించారు..ప్రజల సహకారంతోనే పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు.స్వచ్ఛ హైదరాబాద్ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవింద్రర్ రావు, లక్ష్మినారాయణ గౌడ్,అక్బర్ ఖాన్,యుసుఫ్ ఖాన్ కాలనీ నరేంద్ర భల్లా స్థానిక నాయకులు శానిటేషన్ అధికారులు రవి కుమార్ ఏసిపి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వీఐపీ ముసుగులో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**బాలానగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. సురేష్ కుమార్**



**కూకట్ పల్లి,ఆగస్టు5 (వార్తాప్రభ) :**ఓ వ్యక్తి తాను ఎంపీ కొడుకునని, న్యూరో సర్జన్నని నమ్మించి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని కేపీహెచ్బీ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లాకు చెందిన వాయిల వెంకటేశ్వర్లు (29) గా గుర్తించారు. ఇతను డా. విక్రాంత్ రెడ్డి అనే నకిలీ పేరుతో ఈ మోసాలు చేస్తున్నాడు. కేపీహెచ్బీలోని సితార ఉమెన్స్ పీజీ హాస్టల్ నడుపుతున్న ఒక మహిళను నిందితుడు మోసం చేశాడు. తన బంధువులు, జూనియర్లను హాస్టల్లో చేర్పించే నెపంతో ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. తాను జూబ్లీహిల్స్లో జ్యువెలరీ షాపు నడుపుతున్నానని నమ్మించి, ఆమె బంగారు గొలుసును రీమోడలింగ్ చేస్తానని తీసుకున్నాడు.రీమోడలింగ్ కోసం మరింత బంగారం అవసరమని చెప్పి, ఆమె నుంచి ఆన్లైన్లో రూ. 55,000, నగదు రూపంలో రూ. 45,000 తీసుకున్నాడు. మొత్తం రూ.1 లక్షతో పాటు,4 తులాల బంగారు గొలుసు తీసుకున్న తర్వాత ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పరారయ్యాడు.నిందితుడు వెంకటేశ్వర్లు గతంలోనూ ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఇతనిపై వివిధ పోలీస్ స్టేషన్లలో 14 కేసులు నమోదయ్యాయి. బాలానగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. సురేష్ కుమార్ ఆదేశాల మేరకు, కూకట్పల్లి ఏసీపీ ఇ.రవి కిరణ్ రెడ్డి పర్యవేక్షణలో కేపీహెచ్బీ పోలీసులు ఆగస్టు 4, 2025న జేఎన్టీయూహెచ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందికి రివార్డులు అందజేయనున్నట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## అగౌరవ ప్రవర్తనకు మూల్యం తప్పదు



**విస్సన్నపేట ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక కేంద్రంలో పెట్రోల్ బంక్ యజమాని అధికారుల పర్యవేక్షణలో అగౌరవంగా ప్రవర్తించడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా పలు కారణాలతో జరిమానాకు గురి అయిన సంఘటన తెలియ వచ్చింది. మంగళవారం మధ్యాహ్నం తిరువూరు ఆర్డీవో మాధురి, మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, పిడిఎస్ డిటి నాగరాజు, ఆర్ ఐ సుజాత తదితరులు విసన్నపేట మండల కేంద్రంలో పెట్రోల్ బంక్ విజిట్ చేసినప్పుడు సంబంధిత యజమాని ఆలస్యంగా హాజరు అవ్వడమే కాకుండా అధికారులతో అగౌరవంగా మాట్లాడటంతో పాటు ధరల డిజిటల్ బోర్డు ప్రకటించకపోవడం రహదారిని ఆక్రమించుకొని బోర్డులు ఏర్పాటు చేయడం మరుగుదొడ్డికి తాళం వేసి ఉండటం, మొక్కలు వేయకపోవడం, 50 రూపాయలకు తక్కువగా పెట్రోలు వినియోగదారునికి కొట్టకపోవడం తదితరాలన్నీ రికార్డు చేసి జరిమాన విధించేందుకు తిరువూరు ఆర్డీవో కార్యాలయానికి పంపినట్లుగా ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి తెలిపారు. ఒక రేషన్ షాపు నందు 69 కేజీలు తక్కువగా నిలవ ఉండటంతో పిడిఎస్ రైస్ వ్యత్యాసంపై జరిమానా వేసేందుకు ఆర్డీవో కార్యాలయానికి పంపినట్లు ఎమ్మార్వో తెలిపారు.

# హైదరాబాద్

## కలెక్టడ్ చేతుల మీదుగా అవార్డు తీసుకున్న కోమరి రాజేశ్వరి




**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేసిన ఆశ వర్కర్ సంపూర్ణత అభియాన్ అవార్డును కోమారి రాజేశ్వరిక జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నందుకు సుజాతనగర్ మండల గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు

## రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఆగష్టు 5 (వార్తాప్రభ ):**శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి బోనాల సందర్భంగా తారా నగర్ లోని ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు మంగళవారం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.కమిటీ సభ్యులు రామచందర్,వీరేశం గౌడ్,మాణిక్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ గా బాధ్యతలు స్వీకరించిన వర్రె వెంకటేశ్వర్లు కి అభినందన వెల్లువలు

**మర్యాదపూర్వకంగా కలిసిన ట్రూ హెల్పింగ్స్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్**



**హైదరాబాద్, ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ మెంబర్ గా భాద్యతలు స్వీకరించిన డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు ని ట్రూ హెల్పింగ్స్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. గతంలో ఉమ్మడి రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ గా పనిచేసి, మరోసారి అత్యున్నత స్థానంలోకి రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ట్రూ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మాట్లాడుతూ నూతన పోలీస్ కంప్లైంట్ అథారిటీ శాఖ ద్వారా పేద మధ్య తరగతి ప్రతి సామాన్యునికి న్యాయం జరుగుతుందన్నారు. బి ఆర్ కె ఆర్ భవన్ లో డి బ్లాక్ లోని 8 వ అంతస్తులో పోలీస్ ఫిర్యాదు సంస్థ రాష్ట్ర కార్యాలయం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన పోలీస్ కంప్లైంట్ అథారిటీ నీ అభినందిస్తూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని ట్రూ హెల్పింగ్ అండ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మారమోని శ్రీశైలం యాదవ్ సూచించారు.

## మెనూర్ రైతు వేదికలో సోయాబీన్ పంటపై క్షేత్ర శిక్షణ కార్యక్రమం

కామారెడ్డి, **ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మెనూర్ రైతు వేదికలో సోయాబీన్ పంటపై క్షేత్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేషనల్ మిషన్ ఎడిబుల్ ఆయిల్ పథకం కింద డి ఎస్ బి 34 రకం సోయాబీన్ విత్తనాలు రైతులకు సరఫరా చేయడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు క్షేత్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించి రైతులకు సోయాబీన్ పంటల మీద ప్రస్తుత పంట యాజమాన్య పద్ధతులు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సైటిస్ట్ అనిల్ రెడ్డి సోయాబీన్ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు సూచించడం జరిగింది.

# ఎడిటోరియల్

## రాహుల్ పోరాటానికి వైసీపీ మద్దతు ?

కాంగ్రెస్ అగ్ర నేత, లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘం మీద పోరాటం చేస్తూనే ఉన్నారు. ఆయన ఎక్కడా తగ్గడం లేదు. తన మాటల దూకుడు కొనసాగిస్తూనే ఉన్నారు. ఆయన ఏకంగా 2024 ఎన్నికల మీద గురి పెట్టారు. సవ్యంగా ఎన్నికలు జరగలేదని తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. ఓట్ల చోరీ జరిగిందని అంటున్నారు. లోక్ సభ ఎన్నికల వ్యాప్తంగా ఇలాగే జరిగింది అని తన వద్ద ఆధారాలు ఉన్నాయని కూడా బల్లగుద్దుతున్నారు.ఈవీఎంల మీద కూడా రాహుల్ గాంధీ గళం విప్పుతున్నారు. ఈసీ సరైన చర్యలు తీసుకోవడం లేదని తన అనుమానాలు అలాగే ఉన్నాయని అంటున్నారు. అంతే కాదు ఎక్కడ చూసినా ప్రతీ నియోజకవర్గంలో కొత్త ఓటర్లు వేలలలో చేరుస్తున్నారు అని కూడా ఆయన మండిపడ్డారు. ఇదంతా నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నాయని అంటున్నారు. ఇక రాహుల్ గాంధీ ఎన్నికల వ్యవస్థ పనితీరు బాగులేదని బాహాటంగానే అంటున్నారు. ఈ మేరకు ఆయన మీడియా ముఖంగా ఇంటర్వ్యూలను ఇస్తూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో సైతం కూటమి అధికారంలోకి రావడానికి ఈవీఎంల ప్రభావమే అని వైసీపీ నేతలు గతంలో ఆరోపించారు. ఈ రోజుకీ అనుమానాలు వ్యక్తం చేసేవారు కూడా ఉన్నారు. ఈ సమయంలో వైసీపీకి రాహుల్ గాంధీ మాటలు ఆయన ఈసీ ఈద తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్న వైఖరి నచ్చుతోందా అంటే జవాబు అవును అనే అంటున్నారు. ముఖ్యంగా వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు అయితే రాహుల్ గాంధీ ఈసీ మీద చేసిన కామెంట్స్ ని ఆయన మీడియాతో అన్న మాటలను ఫార్వర్డ్ చేస్తున్నారు. రాహుల్ గాంధీ ఈసీ మీద తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన తీరుపై వచ్చిన వార్తా కథనాలను కూడా పోస్టు చేస్తున్నారు.ఇక రాహుల్ గాంధీ ఈసీ పైన చేస్తున్న ఆరోపణలలో 2023లో జరిగిన మధ్యప్రదేశ్ ఎన్నికలను ప్రస్తావిస్తున్నారు. అలాగే 2024 చివరిలో జరిగిన మహారాష్ట్ర ఎన్నికలను కూడా హైలెట్ చేస్తున్నారు. బీహార్ లో ఎన్నికల కోసం ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితాను తయారు చేయడం మీద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక 2024 లోక్ సభ ఎన్నికల్లో సైతం ఇదే తీరున సాగిందని ఆయన అంటున్నారు. ఆ విధంగా చూస్తే ఏపీలో కూడా ఎన్నికలలో అక్రమాలు జరిగినట్లుగా రాహుల్ చెబుతున్నారని అంటున్నారు. దేశవ్యాప్తంగా 2024లో లోక్ సభ ఎన్నికలు జరిగాయి. వాటితో పాటే ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. రెండు ఓట్లను ఏపీ ఓటర్లు ఆనాడు వేశారు. అయితే వైసీపీ దారుణంగా పరాజయం పాలు కావడంతో పాటు కేవలం 11 సీట్లు మాత్రమే దక్కడంతో ఆ పార్టీ నేతలు ఈవీఎంల మీదనే సందేహాలు వ్యక్తం చేస్తూ వచ్చారు.అయితే దేశంలో చాలా చోట్ల ప్రతిపక్ష పార్టీలు ఏదో ఒక సందర్భంలో ఈవీఎంల మీద సందేహాలు వ్యక్తం చేస్తూ వచ్చాయి. వాటిని మీడియా ముఖంగా ధాటీగా చెప్పేందుకు కూడా ఆయా విపక్ష నేతలు వెనకాడలేదు. వైసీపీ మాత్రం ఓటమిని స్వీకరించింది. కారణాలు ఇవీ అని కొందరు వైసీపీ నేతలు చెబుతున్నా అధినాయకత్వం మాత్రం ఈవీఎంల విషయంలో పోరాటానికి పెద్దగా ముందుకు రాలేదన్నది ఉంది. ఇక క్యాడర్ లో అయితే దీని మీద అసంతృప్తి ఉందని అంటున్నారు.ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈసీ మీద ఈవీఎంల మీద ఓట్ల తకరారు మీద చేస్తున్న పోరాటాలకు వైసీపీ సోషల్ మీడియాలో స్పందన ఎక్కువగా కనిపిస్తోంది. దాంతో కాంగ్రెస్ పార్టీకి వైసీపీ మద్దతు అన్నట్లుగా చర్చ సాగుతోంది. నిజానికి చూస్తే కాంగ్రెస్ వైపు వైసీపీ కన్నెత్తి కూడా చూడదు. వైసీపీ ఎపుడూ దూరాన్ని మెయిన్ టెయిన్ చేస్తూ వస్తోంది. అయితే ఇది కామన్ ఇష్యూగా ఉండడంతోనే వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు రాహుల్ ఆరోపణల పట్ల ఆయన పోరాటం పట్ల ఎట్రాక్ట్ అవుతున్నారని అంటున్నారు.నిజానికి చూస్తే దేశంలో ఎన్డీయేకు వ్యతిరేకగా ఇండియా కూటమి పోరాటం చేస్తోంది. ఏపీలో కూడా ఎన్డీయే కూటమి ఉంది. కానీ వైసీపీ మాత్రం కేవలం టీడీపీ జనసేనలకే తన రాజకీయ పోరాటాన్ని పరిమితం చేసింది అన్న విమర్శలు ఉన్నాయని అంటున్నారు. ఏది ఏమైనా ఏ కూటమిలో లేకుండా వైసీపీ ఒంటరి పంథాను తీసుకుంది. అయితే కామన్ ఇష్యూల మీద దేశంలో విపక్షాలు చేస్తున్న పోరాటాలు మాత్రం వైసీపీలో దిగువ శ్రేణిలో సోషల్ మీడియా దళానికి నచ్చడంతో అయితే ఆశ్చర్యం లేదనే అంటున్నారు.

## వాట్సప్ గవర్నెన్స్ పై అవగాహన కార్యక్రమం

**పర్చూరు:ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రభుత్వం అమలు చేస్తున్న వాట్సప్ గవర్నెన్స్ సేవలపై సచివాలయాల సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో వి. ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించారు.

## తల్లి మంచి మాటలు



సెలయేరుల పరుగుల్లా
పాల కడలి తరగల్లా
ఉండాలోయ్! బ్రతుకులో
మేలు చేయు తరువుల్లా
మల్లెపూల తావుల్లా
పల్లె సీమ సొగసుల్లా
ఉండాలోయ్! జగతిలో
తొలి స్థానం ప్రగతిలో
కాంతులీను దివ్వెలా
రవళించే మువ్వలా
ఉండాలోయ్! స్ఫూర్తిగా
కన్నోళ్లకు కీర్తిగా
దారి చూపు గురువుగా
నడిపించే నేతగా
ఉండాలోయ్! మనమంతా
సుగుణంలో కొండంత

**గద్వాల సోమన్న,**
9966414580

## మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ ను సత్కరించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్..



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శాసనమండలి మాజీ చైర్మన్ , ఏపీ మైనార్టీ అఫైర్స్ అడ్వైజర్ మహమ్మద్ అబ్దుల్ షరీఫ్ ను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ శాలువాతో సత్కరించారు.అబ్దుల్ షరీఫ్ పశ్చిమ నియోజకవర్గం లోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల, ఐరన్ యార్డు ప్రాంతంలోని గురుకుల పాఠశాలలను మంగళవారం పరిశీలించారు.. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధికై, కళాశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన నిర్ణయాలను ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ హాఫీజ్ షేక్ అహ్మద్ ను అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఆహ్వానం మేరకు భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయానికి షరీఫ్ విచ్చేశారు .ప్రత్తిపాటి శ్రీధర్ ఆయనను శాలువాతో సత్కరించారు. పశ్చిమలో ఏడాదికాలంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అబ్దుల్ షరీఫ్ అన్నారు..ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఫిరోజ్ ,రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ఫైజాన్,ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మీర్జా ముజఫర్ బేగ్ , కూటమి నేతలు మంగళపురి మహేష్, గద్దిపాటి కిరణ్ దొడ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల యజమానులు ఎక్కడున్నా కచ్చితంగా పన్ను కట్టాలి

***ఖాళీ స్థలాల పన్నుబకాయల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు - వేకెన్ట్ ల్యాండ్ టాక్స్ కమిటీ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం***



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ లో వేకెన్ట్ ల్యాండ్ టాక్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఖాళీ స్థలాల పన్ను వసూలు చేయటం కోసం, విజయవాడ నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం తో పాటు జిల్లా రెవెన్యూ శాఖ, జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖా సమన్వయం అవసరమని గుర్తించి ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశా ని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర విన్నవించగా, కలెక్టర్ అనుమతితో వేకెన్ట్ ల్యాండ్ టాక్స్ కమిటీ ఏర్పాటయినా తర్వాత మొదటి సమావేశం మంగళవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం నిర్వహించారు. ఖాళీ స్థలాల పన్నుల డిమాండ్ గత సంవత్సరం 237 కోట్ల రూపాయల్లో ఉంటే వసూలు కేవలం 19 కోట్లు మాత్రమే వస్తుందని, బకాయిలు ఉన్న ఖాళీ స్థలాల పన్నులు యజమానులు తెలియకపోవటం వల్ల వసూలు చేయలేకపోతున్నారని, అందుకోసం ఈ ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేశారని, విజయవాడ నగర పాలక సంస్థ రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం నగర పరిధిలోని ఖాళీ స్థలాల సంబంధించిన డాక్యుమెంట్ వివరాలు జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకి అందించిన వెంటనే స్థలం విక్రయాల డాక్యుమెంట్ ఆధారంగా, యజమానుల వివరాలు తెలుసుకోవడమే కాకుండా వారు ఆ డాక్యుమెంట్లో సమర్పించిన అడ్రస్ ఆధారంగా వారికి నోటీసులు జారీ చెయ్యాలని ఈ సమావేశంలో చర్చించారు.ఖాళీ స్థలాల పన్నుబకాయల జాబితాను సర్కిల్ , వార్డ్ , సచివాలయం వారీగా విభజించి ప్రతి ఖాళీ స్థలం యజమానిని కనుక్కొని వాళ్లకి నోటీసులు జారీ చేయాలని, విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోగల ఖాళీ స్థలాల యజమానులు ఎక్కడున్నా సరే వారికున్న ఖాళీ స్థలాల పన్ను బకాయిలను చెల్లించాలని, లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.డి.వో కె. చైతన్య, డిస్టిక్ రిజిస్టర్ పి. వి.వి దుర్గాప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, అసిస్టెంట్ కమిషనర్లు హెలెన్, శ్రీనివాస్, ఎ యు బి శర్మ, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు పాల్గొన్నారు.

## మా కష్టాలు మీకొద్దురా బిడ్డల్లారా...ఫలించిన తల్లిదండ్రుల దీవెనలు

**● ఇలపై మెరిసిన మట్టిలో మాణిక్యాలు. ● హెూంగార్డును అతని పిల్లలను అభినంధించిన నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ● తొలిప్రయత్నంలోనే సివిల్ కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ అయిన హెూంగార్డు చిట్టిబాబు ఇద్దరి కుమార్తెలు రత్న శ్రీ , జయశ్రీ . ● సివిల్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయిన మరో ఇద్దరు హెూంగార్డుల కుమారులు**







**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మా కష్టాలు మీకొద్దురా.. బిడ్డల్లారా.. అంటూ దీవించిన తల్లిదండ్రులు దీవెనలు ఫలించాయి. హెూంగార్డు ల పిల్లలు, హెూంగార్డు లు తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను గట్టెక్కించారు.వంగూరి చిట్టిబాబు విజయవాడలో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తూ తన ఇద్దరు కూతుళ్లకు మొదటి ప్రయత్నంలో సివిల్ కానిస్టేబుల్స్ గా సెలెక్ట్ అయిన నేపథ్యంలో మంగళవారం నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి కార్యాలయంలో కలిసి వివరాలు తెలుసుకుని రత్నశ్రీ ,జయశ్రీ లను అభినంధించారు. ముగ్గురు ఆడపిల్లలు అయిన హెూంగార్డు గా విధులు నిర్వహిస్తూ ఎక్కడా దైర్యం కోల్పోకుండా వారిని తీర్చిదిద్దిన హెూంగార్డు చిట్టిబాబును ప్రత్యేకంగా అభినంధించారు. అనంతరం అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత, ఇతర పోలీసు అధికారులు అభినంధించారు.ఎన్.టి.ఆర్.జిల్లా జి కొండూరు మండలం బీమావరప్పాడు గ్రామానికి చెందిన వంగూరి చిట్టిబాబు 10 వ తరగతి వరకు చదువుకుని 1991 వ సంవత్సరంలో విజయవాడ పోలీసు విభాగంలో హెూంగార్డు గా విధులు నిర్వహిస్తున్నారు. 1992 వ సంవత్సరంలో చిట్టిబాబు వెలగలేరు ప్రాంతానికి చెందిన మణిని వివాహం చేసుకున్నారు. వీరు 10 వ తరగతి వరకే చదువుకున్నారు. వీరికి తేజ భసవ శ్రీ, రత్న శ్రీ, జయశ్రీ అనే ముగ్గురు ఆడపిల్లలు సంతానం. ముగ్గురు ఆడపిల్లలు అయిన ఎక్కడా బాధపడకుండా అతి కష్టం మీద జి కొండూరు నుండి సైకిల్ మీద విజయవాడ వచ్చి విధులు నిర్వహించి ఇంటికి వెళ్ళి పొలం పనులు చేసుకుంటూ గేదెలను కాస్తూ ముగ్గురు పిల్లలను మైలవరం లోని ప్రైవేట్ స్కూల్ లో ఇంటర్ వరకు చదివించాడు. చుట్టుపక్కల పెద్ద వాళ్ళు పిల్లలకు టెన్త్ అవ్వగానే పెళ్ళి చెయ్యమని చెప్పినా వారి మాటలను సైతం లెక్క చేయకుండా ముగ్గురు బాలికలను బి.టెక్ మరియు డిగ్రీ చదివించారు. అన్నింటినీ వదులుకుని తన పిల్లలే తన ఆస్తిగా అనుకుని చదివించారు. ఈ క్రమంలోనే పెద్ద పాప సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తూన్న సమయంలో పెళ్ళి చేసి పంపినారు. తన తండ్రి కష్టాన్ని చూసిన రత్నశ్రీ మరియు జయశ్రీ లు కష్టపడి చదువుకున్నారు. రత్నశ్రీ ఇంటర్ అనంతరం 2019 లో మైలవరం లోని లక్కిరెడ్డి బాలిరెడ్డి కళాశాలలో బి.టెక్ 80 శాతం మార్కులతో పూర్తి చేసింది. జయశ్రీ విజయవాడ లోని ఆంధ్రా లయోలా కళాశాలలో డిగ్రీ ( బి.ఏ.ఏకనామిక్స్) 85 శాతం మార్కుల తో పూర్తి చేసింది. వీరు ఫోన్ వినియోగించరు, టి.వి. కూడా చూడరు. ఖాళీ సమయాలలో పుస్తకాలను మరియు న్యూస్ పేపర్సను చదువుకునేవారు. వీరి చదువు పూర్తి అయిన తరువాత తండ్రి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చేసుకుని విజయవాడ లోని కొద్ది రోజుల పాటు పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకున్నారు. అనంతరం ఇంటివద్దే ఉంటూ గేదెల పెంపకంలో మరియు ఇంటి పనులలో తల్లిదండ్రులకు సహకరిస్తూ పోటీ పరీక్షలకు సిద్దమయ్యారు. వీరిలో జయశ్రీ మొన్న జరిగిన గూప్ 2 మెయిన్స్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి మెరిట్ లిస్ట్ కోసం వేచి ఉంది. ఈ క్రమంలోనే వీరు మొదటి ప్రయత్నంలోనే రత్న శ్రీ 110 మార్కులతో మరియు జయశ్రీ 127 మార్కులతో సివిల్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యారు. అదేవిధంగా మరో హెూంగార్డు అస్లామ్ బేగ్ యొక్క కుమారుడు మొగల్ అబ్దుల్ అలీం బేగ్ కూడా తొలి ప్రయత్నం లోనే 126 మార్కులతో మరియు మరో హెూంగార్డు రాఘవులు కుమారుడు పూర్ణ నాగార్జున 141 మార్కులతో సివిల్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యినారు. వీరిని కూడా నగర పోలీసు కమిషనర్ అభినంధిచారు.

## పాడేరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**చేజర్ల ఆగస్టు 05 (వార్తాప్రభ)** మండలంలోని వావిలేరు పాడేరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది.పంట వేసిన రైతులు తప్పనిసరిగా ఈపంట (పంట నమోదు) చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.హిమబిందు తెలిపారు. అదేవిధంగా వరి పంటలో వచ్చు తెగ్గులు పురుగులు యాజమాన్యం పద్ధతులు గురించి రైతులుకు తెలియజేశారు.అన్నదాత సుఖీభవలో ఎన్పిసిఐ లింక్ లేని రైతులు తప్పని సరిగా ఎన్పిసిఐ లింక్ చేసుకుంటే డబ్బులు జమ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిఎలు సూర్యనారాయణ హాజరత్ మరియు రైతులు పాల్గొన్నారు.

## చేజర్ల అంగన్వాడీలో తల్లిపాలు వారోత్సవాలు



**చేజర్ల ఆగస్టు 05 (వార్తాప్రభ)** మండలంలోని చేజర్ల అంగన్వాడీ కేంద్రం నందు ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం.పద్మ మాట్లాడుతూ తల్లులకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు.బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తప్పక బిడ్డకు త్రాగించాలన్నారు.ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు.ఆరు నెలల నిండిన తర్వాత అనుబంధ ఆహారం మొదలు పెట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తల్లులకు సూచించారు.తల్లి బిడ్డకు పాలు ఇచ్చేటప్పుడు పరిశుభ్రంగా ఉండి పాలు బిడ్డకు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేజర్ల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ షేక్ మెహతాబ్ ఎమ్ఎల్హెచ్పి దివ్య ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు వేణు మాధవి జ్యోతి మౌనిక పాల్గొన్నారు.

## బాలల హక్కులను పరిరక్షించాలి- బి. పద్మావతి



**మచిలీపట్నం ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)**బాలల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి సూచించారు.మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్ నందు బాలల హక్కుల కు సంబంధిత చట్టాల అమలు తీరుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు వివిధ శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు

## మచిలీపట్నం టిడ్కో కాలనీ వాసులకు ట్రీ గార్డ్స్ అందజేసిన మైత్రీ.



**మచిలీపట్నం ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మంగళవారం మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "పర్యావరణ పరిరక్షణ -మన అందరి బాధ్యత "అనే కార్యక్రమం ద్వారా సుమారు 17వేల రూపాయలు విలువచేసే 15 మొక్కలకు సంరక్షణ కల్పించే విధంగా "ట్రీ గార్డ్స్"మచిలీపట్నం ,టిడ్కో కాలనీ కార్యనిర్వహక బృంద సభ్యులకు అందించారు. 5జూన్ 2025 తారీఖున ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 100 మొక్కలను మైత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నం టిడ్కో కాలనీ లో నాటారు. కాలనీ కార్యనిర్వాహక బృందం సభ్యులు ఈ మొక్కలను పశువులు బారినపడకుండా "ట్రీ గార్డ్స్" వితరణ చేయవలసిందిగా కోరాగా మంగళవారం ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణు కుమార్ ,ఉపాధ్యక్షులు కాసాని ప్రసాద్ , బ్లడ్ కమిటీ చైర్మన్ వక్కంటి రమాదేవి పాల్గొన్నారు.టిట్కో కాలనీ ప్రతినిధులు సత్యానారాయణ ,నజీర్ , వీరబాబు తదితరులు మైత్రి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పశ్చిమ తహశీల్దార్ ఆధ్వర్యంలోమన మిత్ర వాట్సాఫ్ పై అవగాహన ర్యాలీ

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వాట్సాప్ సేవలపై ప్రజల్లో అవగాహన, చైతన్యం కోసం విజయవాడ పశ్చిమ తహశీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. విజయవాడ పచ్చిమ నియోజగవర్గం లో 43 డివిజన్ ఊర్మిళా నగర్ 133%ి%134 సచివాలయం పరిధిలో మన మిత్ర వాట్సప్ పాలన ర్యాలీ ప్రజల చేయితిలో ప్రభుత్వం ర్యాలీ ఒకే నంబర్ కి200 పైగ సేవ లు అంది చనున్ననా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అధికమించాలని పశ్చిమ తహశీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషా పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ పై మూడు డివిజన్ పరిధిలో నిర్వహించగా ప్రజల్లో అనూహ్యంగా స్పందన లభించింది..ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ తహశీల్దార్ షేక్ ఇంటియాజ్ పాషా తో పాటుగా విఆర్ఓ లు సచివాలయం సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు .



# మహిళా ఉద్యోగులు తస్మాత్ జాగ్రత్త.

## యువతికి భరోసా కల్పించిన పోలీసులు

**మచిలీపట్నం ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆధునిక ప్రపంచంలో యువతులు బయటకు వచ్చి ఉద్యోగం చేయాలంటే కొన్ని ప్రమాదకరమైన పరిస్థితులు ఎదురవుతున్నాయి. యువతులలో ప్రమాదకర పరిస్థితులను తొలగించి మహిళల భద్రతపై ప్రభుత్వాలు అనేక చట్టాలు రూపొందించినా, భరోసాను కల్పిస్తునా ఎక్కడో ఒకచోట కొన్ని దుర్ఘటనలు అక్కడక్కడ జరుగుతూనే ఉన్నాయి. జీవితంలో స్థిరపడాలనే సంకల్పంతో యువతులు ఆర్థిక ఇబ్బందులను మెరుగుపరుచుకోవడానికి ప్రభుత్వ ,ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం నాటి తరంలో మహిళలు, యువతులు ఇంటికి పరిమితమైన ఉన్నారు. దీనిని అధిగమించి నేటి తరంలో మహిళ ,యువతులు తమకు తాము గుర్తింపు, పేరు సంపాదించాలని ఆశతో బయటకు వచ్చి ఉద్యోగాలు చేస్తు ఆర్థికంగా బలపడుతున్నారు. బయటకు వచ్చి ఇప్పుడిప్పుడే ఉద్యోగాలు చేస్తున్న యువతులకు పలు రూపాలలో సమస్యలు ఎదుర్కొంటున్నారు . మహిళా కానిస్టేబుల్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ఓ యువతి జీవితంలో జరిగిన సంఘటన ఆ యువతికి కొత్త చిక్కులను తెచ్చిపెట్టాయి. తన ప్రమేయం లేకుండా తన చుట్టూ జరిగిన సంఘటనతో తీవ్ర ఇబ్బందులు పడుతోంది. నేటి సమాజంలో కొంతమంది యువతులు పడే కష్టాలను చూసి ఆడపిల్లగా పుట్టడమే పాపమా అనే ప్రశ్న తలెత్తుతుంది. ఉద్యోగం సాధించి అభివృద్ధి చెందాలని భావించిన కొంతమంది యువతులలో కష్టనష్టాలను ఎదుర్కొని బయటకు వచ్చి ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. మంచి ఉద్యోగం, జీతం ఉన్నప్పటికీ కొంత మంది యువతిలో ఆనందం కనిపించడం లేదు. మచిలీపట్నం మహిళా పోలీసు స్టేషన్ విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ జీవితం జరిగిన ఘటన యువతుల తల్లిదండ్రులలో మరింత జాగ్రతను పెంచుతూ, సమాజం హితవు కోరుకునేవారికి కనువిప్పు కలిగిస్తుంది.ఉన్నతమైన చదువుతో పోలీసు ఉద్యోగం సాధించిన సామాన్య యువతి ను టార్గెట్ చేసినా ఓ ప్రబుద్ధుడు. అతని శాడిజంతో యువతిని అల్లరి చేస్తు ఆమె ఉద్యోగ, నివాస ప్రాంతాల్లో విష ప్రచారం చేసాడు. ఆ యువతి తో ఏదో సంబంధం ఉన్నట్లుగా ప్రవర్తిస్తూ అసత్య ప్రచారం చేశాడు. సమాజం లోని కొంతమంది వ్యక్తులు నిజం కంటే అతను చెప్పిన అబద్ధాలనే నమ్మ సాగారు. దీనికి తోడు తోటి సిబ్బంది ఇదంతా నిజమా అని ఆశ్చర్యకరంగా ఆ యువతిని తమ చూపులతో గుచ్చి గుచ్చి అడుగుతున్నారు. దీనితో కలత చెందిన ఆ యువతి,తన పై ఉన్న ఆరోపణలను తట్టుకుంటూనే ప్రతిరోజు కన్నీటి పర్యంతం తో నిద్రలేని రాత్రులు గడిపింది. పూర్తి వివరాల్లోకి వెళ్ళితే హోంగార్డ్ ఉద్యోగం చేస్తున్న ఓ వ్యక్తి గతంలో కొంతమంది మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలు ఉన్నాయి అని వినికిడి . చిన్నతనం నుండే వికృత మనస్తత్వం కలిగిన అతగాడు పై అనేక ఆరోపణలు ఉన్నాయి. యువకుడుగా ఉన్న సమయంలో జల్సాలకు అలవాటు పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో రెండు సంవత్సరాల క్రితం అదనపు కట్నం కోసం భార్యను వేధించసాగాడు. తన భార్యను పుట్టింటి నుండి డబ్బులు తీసుకురావాలి అని అనేకమార్లు బెదిరింపులకు పాల్పడ్డాడు. దీనితో అతని భార్య వేధింపులు తట్టుకోలేక మచిలీపట్నం మహిళ (దిశ) పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు పై మహిళా పోలీసులు కేసు నమోదు చేశారు. కట్నం కోసం హోంగార్డు వేధించడంతో కాపురం కొనసాగించలేక విసిగిపోయిన భార్య విడాకులు కావాలి అని కోర్టును ఆశ్రయించి పెద్ద మనుషుల సమక్షంలో విడాకులు తీసుకుంది.ఒంటరిగా ఉన్న హోంగార్డ్ గతంలోనే జల్సాలకు అలవాటు పడి, శ్రమ లేకుండా డబ్బు సంపాదించాలని అత్యాశ కలిగి ఉన్నాడు . ఇతగాడికి చిన్నతనం నుంచి కష్టపడకుండా సులభంగా డబ్బు సంపాదించి స్థిరపడాలనుకునే స్వార్థం కలిగిన వ్యక్తి. ఇతగాడి అత్యాశ కు ఇబ్బందులు పడిన తన భార్య విడాకులు తీసుకొని వెళ్లిపోవడంతో , తన మనస్సులో ఉన్న వక్ర బుద్ధి బయటపడింది. ఉద్యోగం చేస్తున్న యువతిని పెళ్లి చేసుకొని స్థిరపడాలని స్వార్థ ఆలోచన తనలో మొదలయ్యింది . అప్పటి నుండి ఆ యువకుడు ఉద్యోగం చేస్తున్న మహిళ కోసం వెతకడం మొదలుపెట్టాడు. ఇతగాడి కర్నింగ్ మైండ్ కు మచిలీపట్నం మహిళా పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఓ అమాయకురాలైన కానిస్టేబుల్ తారసపడింది. కృష్ణాజిల్లా హోంగార్డు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇంకొక సంకుచిత మనస్తత్వం కలిగిన వ్యక్తి ప్రోత్సాహంతో హోంగార్డు ఆ కానిస్టేబుల్ వెనుక పడటం మొదలుపెట్టాడు.మహిళ కానిస్టేబుల్ ఉద్యోగ విధులు నిర్వర్తించటం, విధులు ముగించుకున్న అనంతరం ఇంటికి చేరుకోవడం తప్ప ఆమెకు మరొకటి తెలియదు. ఇలాంటి నేపథ్యం ఉన్న మహిళ కానిస్టేబుల్ వెనుక ఒక రాక్షస మనస్తత్వం ఉన్న వ్యక్తి పడుతున్నాడని ఆమె గ్రహించలేకపోయింది. నిజాయితీ కలిగిన ఆమె సూటిగా, నిష్కపటంగా వ్యవహరించడమే తనకు శాపంగా మారింది. హోంగార్డు, మహిళా కానిస్టేబుల్ కు ఇష్టం లేకపోయినా వివాహం చేసుకోవాలని వెంట పడ్డాడు. తన వెంట పడవద్దని మహిళా కానిస్టేబుల్ అనేకమార్లు ఆ హోంగార్డును హెచ్చరించింది. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే హోంగార్డు ఉద్యోగం పోతుందని భావించిన ఆమె అనేక సార్లు నచ్చ చెప్పింది. కానిస్టేబుల్ మంచితనాన్ని అలుసుగా తీసుకున్న హోంగార్డ్ ఆమె వెనుక పడుతున్నా, వేధిస్తున్న అధికారులకు ఫిర్యాదు చేయకపోవడంతో మరింతగా రెచ్చిపోయాడు. మహిళా కానిస్టేబుల్ అనేక పర్యాయాలు వార్నింగ్ ఇచ్చిన ఆమె వెనక పడటం మానలేదు. పైగా ఆమెతో సంబంధం ఉంది అని కనిపించిన వారందరికీ చెప్పాడు. అతగాడు, ఆమె చుట్టుపక్కల వారికి కానిస్టేబుల్ తో సంబంధం ఉందనే భావం వచ్చే విధంగా చెడుగా చెప్పడంను ఆమె గ్రహించలేకపోయింది. దీనితో అతనికి ఆమెకు సంబంధం ఉందని అపోహ అందరిలో కలిగింది. అతడు చేసిన ప్రచారం తో ఆ లేని సంబంధం ఉన్నట్లుగా జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖలో దావాగ్నిల వ్యాపించింది. దీనికి తోడు ఆ కానిస్టేబుల్ కు హోంగార్డుకు ఎటువంటి సంబంధం లేకపోయినా చుట్టుపక్కల వారందరికీ సంబంధం ఉందనే వాతావరణాన్ని సృష్టించాడు. ఇంత జరిగిన ఏమి చెయ్యలేని నిస్సహాయ స్థితిలో మహిళా కానిస్టేబుల్ ఉంది. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే తనపై ఉన్న అసత్య ప్రచారం నిజమనుకుంటారనే భయం ఆ మహిళను వేధించింది. జిల్లా వ్యాప్తంగా హోంగార్డు చేసిన దుష్ప్రచారం కు ఆమె ఎంతో బాధపడింది. ఎటువంటి సంబంధం లేని వాడు తనపై లేనిపోనివి పుట్టించి, కథలు సృష్టించినా, ఉద్యోగ దృష్ట్యా సదరు విషయంపై మహిళా కానిస్టేబుల్ మౌనం గా ఉంది. ఆమె జీవితానికి సంబంధించిన సున్నితమైన అంశాన్ని పరిష్కరించాలని భావించింది. హోంగార్డ్ తో సంబంధం ఉందన్న ప్రచారం తన జీవితంపై ప్రతికూల ముద్ర పడుతుందని అనుకున్న కానిస్టేబుల్ ,హోంగార్డు వెంట పడుతున్నా అతగాడి వెకిలి శేష్టలను బాధను, కన్నీటితో ఆమె భరించింది. హోంగార్డ్ ప్రవర్తన తన జీవితాన్ని ఎటువైపు తీసుకు వెళుతుందోనని భయపడింది.మహిళ కానిస్టేబుల్ తనను పెళ్లి చేసుకోవాల్సిందిగా అతగాడు బెదిరింపులకు పాల్పడ్డాడు. అతనిపై అటువంటి ఆలోచనలేని కానిస్టేబుల్ వాడి మాటలు తిరస్కరించింది. ఆమె , హోంగార్డు వేధింపులు తట్టుకోలేక ధైర్యం చేసి జిల్లా పోలీసు ఉన్నత అధికారి ఎస్పీ కు ఫిర్యాదు చేసింది. దీనిపై జిల్లా ఎస్పీ సీరియస్ గా వ్యవహరించడంతో హోంగార్డ్ ఉద్యోగం పోవటమే కాక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి కటకటాలలోకి తరలించి మహిళ ఉద్యోగికి భద్రతతో పాటు భరోసాను కల్పించారు. పోలీసులు కేసు నమోదు చేయడంతో ఉద్యోగం చేస్తున్న యువతిని ఎలాగైనా వివాహం చేసుకుంటే జీవితంలో స్థిరపడవచ్చు అని అనుకున్న అతగాడి కథను రివర్స్ చేశారు. తస్మాత్ జాగ్రత్త ఇలాంటి సంఘటన తో ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు, ఉద్యోగం చేస్తున్న యువతులు అపరిచితుల పట్ల మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.



# జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

## ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశకు ఏపీయూడబ్ల్యూజే ఇబ్రహీంపట్నం నేతల వినతి



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 05 (వార్తా ప్రభ ప్రతినిధి):**జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఇబ్రహీంపట్నం నేతలు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశకు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం గుంటుపల్లిలో ఓ కార్యక్రమానికి విచ్చేసిన కలెక్టర్ కు ఏపీయూడబ్ల్యూజే నేతలు వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం ఇచ్చిన అక్రిడిటేషన్లను ఈ ప్రభుత్వం పొడిగిస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వాలని కోరారు. అలాగే అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు, ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ కార్యదర్శి బి.డేవిడ్ రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పి.గిరి కుమార్, ఏవో ఎస్.కె.బాషా, స్థానిక రిపోర్టర్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ చైర్మన్ కు వినూత్న వెల్ఫేర్ ట్రస్ట్ సత్కారం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 05 (వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్కాపురం పేటలో గల వినూత్న వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జోహార్ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సాలువ మరియు పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. మల్కాపురం పేటలో గల సమస్యలు చైర్మన్ కు తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ వాటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వినూత్న వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు చైర్మన్ గొడవర్తి దావీదు, సెక్రటరీ చెరుకు మహేష్, ట్రెజరీ కసిమియోబు, సభ్యులు పురిటిగడ్డ బాబు, కలపాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ డబ్ల్యూఎస్ కాంట్రాక్టు కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 05 (వార్తా ప్రభ ప్రతినిధి):**మూడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆర్ డబ్ల్యూఎస్ కాంట్రాక్టు కార్మికులు మంగళవారం విధులు బహిష్కరించి హౌస్ వద్ద అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జీతాలు లేక కుటుంబాలను పోషించుకోవడం కష్టమవుతుందని,వెంటనే తమ వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికులు సమ్మె విరమించే వరకు 104 గ్రామాలకు నీరు సరఫరా నిలిచిపోయి సంగతి విధితమే.

# పాలకుల లోపం... అధికారుల నిర్లక్ష్యం..

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయ పవిత్రతకు భంగం



**చంద్రగిరి ఆగస్టు 05 (వార్తా ప్రభ ప్రతినిధి:** చంద్రగిరి గ్రామ దేవత గా కొలుస్తున్న శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో నిత్యం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అమ్మవారి చల్లని చూపులతో గ్రామ ప్రజలు ఆనందంగా జీవిస్తుంటారు. అయితే ఇక్కడ మద్యం తాగే వాళ్ళు అధిక సంఖ్యలో వచ్చి మద్యం తాగమని అమ్మవారిని పై ప్రమాణం చేసి చేతికి దారం కట్టించుకోవడం ఆనవాయితీ.మద్యం మానేస్తామని అమ్మవారిపై ప్రమాణం చేసేందుకు వచ్చే కొంతమంది భక్తులు, ఆలయ పూజారులు చెప్పినా వినకుండా ఉదయాన్నే మద్యం సేవించి వస్తున్నారు. ఆలయం మెయిన్ రోడ్డు సమీపంలో కొంతమంది వ్యక్తులు బహిరంగంగా మద్యం అమ్ముతున్నారు. దీనివల్ల, ఆలయ పరిసరాల్లో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగి, ఇబ్బందికరమైన వాతావరణం నెలకొంటుంది. మద్యం సేవించే వారిని చూసి పాఠశాలకు వెళ్లే పిల్లలు, యువత భయపడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితులు సత్య ప్రమాణాలకు కొలువైన ఎల్లమ్మ తల్లి ఆలయం పవిత్రతను దెబ్బతీస్తున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.మూడు రోజులకు మునుపు వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆలయ కార్య నిర్వహణ అధికారి స్పందించకపోవడం గమనారహం. ఆలయ పవిత్రతను దెబ్బతీస్తున్నప్పటికీ స్థానిక పాలకులు సైతం మౌనంగా ఉండడం పై ప్రజలలో వ్యతిరేకత మొదలవుతుంది. ఇకనైనా స్థానిక పాలకులు స్పందించి ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టి, ఆలయ పరిసరాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని స్థానికులు కోరుతున్నారు. అయితే దీనిపై ఏ మాత్రం స్పందిస్తారో వేచి చూద్దాం.

# స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

## ప్రజా ఐక్యవేదిక సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 05 (వార్తా ప్రభ ప్రతినిధి) :** ఇబ్రహీంపట్నం సబ్ స్టేషన్ వద్ద స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 5 న నిరసనలు ప్రజా సంఘాలు నిరసన వ్యక్తం చేస్తూ మా ఇంటి కీ స్మార్ట్ మీటర్లు బిగించవద్దని – పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని – ప్రజలపై భారాలు ఆపాలని గత వైసీపీ ప్రభుత్వం 1750 కోట్ల ముడుపులు తీసుకొని ప్రజలపై భారాలు వేసిందని, నేటి కూటమి ప్రభుత్వం 15, 485 కోట్ల సర్దుబాటు చార్జీలు ప్రజలపై భారం వేసిందని , సెకీ ఒప్పందంతో మరింత భారం ప్రజలపై పడనుందని తక్షణమే ఆదాని స్మార్ట్ మీటర్లు ఆపాలని లేనిపక్షంలో ప్రజా ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.విద్యుత్ స్మార్ట్ మీటర్లు పగలగొట్టాలని ప్రతిపక్షంలో టిడిపి పిలుపునిచ్చిందని,అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్ల పై మాట్లాడటం లేదని,ప్రజలపై భారాలు వేయడం ,విద్యుత్ ఛార్జీలు పెంచడం దుర్మార్గమన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 8, 9 వార్డుల్లో స్మార్ట్ మీటర్లు మా ఇంటికి బిగించొద్దు,కరెంటు చార్జీలు తగ్గించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించి కరపత్రాలు పంపిణీ, డోర్ టు డోర్ స్టిక్కర్లు అంటించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి టౌన్ కమిటీ సభ్యులు లింగాల పార్వతి, కానుకుర్తి బేబీ, బాడిశ వెంకటేశ్వరావు, డివైఎఫ్ఐ సభ్యులు షేక్ జమీర్, స్థానిక మహిళలు బాజీబి,పద్మ, ఎస్ కే భాష,మస్తాన్ బి, రజిని,మౌనిక, నాగుల్ బి,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# అల్లాబక్షు కు డాక్టరేట్ ప్రధానం



**తిరుపతి : ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక కరకంబాడి రోడ్ లోనే శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న నెల్లూరుకు చెందిన షేక్ అల్లాబక్షుకు జేఎన్టీయూ అనంతపూర్ డాక్టరేట్ ప్రధానం చేసింది.డాక్టర్ అల్లాబక్షు "డీప్ లర్నింగ్ బేస్డ్ ఆబ్జెక్ట్ డిటెక్షన్ అప్రోచెస్ ఫర్ అన్వైసింగ్ అనాలమీ ఐడెంటిఫికేషన్ ఇన్ పెడస్ట్రియన్ వేవ్స్ అనే అంశం మీద పరిశోధన చేసినందుకు జేఎన్టీయూఏ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈయన నెల్లూరులోని ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని ప్రొఫెసర్ డాక్టర్ మహబూబ్ బాషా పర్యవేక్షణలో తన పీహెచ్డీ ని పూర్తి చేశారు. ఈయన పరిశోధన వ్యాసాలు ప్రముఖ జనరల్ స్ అయిన విల్లీస్, స్కోపస్ మరియు ఐ ఈఈఈ కాన్ఫరెన్స్ లలో ప్రచురించడం విశేషం. డాక్టరేట్ అందుకున్న శుభ సందర్భంగా ఎస్ వి సి ఈ కళాశాల అధ్యాపకులు, మిత్రుల బృందం ప్రత్యేకంగా డాక్టర్ అల్లా బక్షును అభినందించారు .కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి డాక్టరేట్ సాధించినందుకు ప్రశంసిస్తూ భవిష్యత్తులో బోధనా రంగంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

**- రైతులకు అందుబాటులో అవసరమైన ఎరువులు - అగ్రీ టెక్‌ను సద్వినియోగం చేసుకోవాలి**
**-స్వయంగా వరి నాట్లు వేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 05(వార్తా ప్రభ ప్రతినిధి):** అన్నదాతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. రైతుల క్షేమం, సంక్షేమంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారమవుతుందని, ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో జరిగింది. కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. రైతు జి.రవీంద్రనాథ్ ఠాగూర్ పొలంలో వరి నాట్లు వేసి.. రైతులు అన్నివిధాలా ఎదిగేందుకు మేమంతా వారి వెనుక ఉన్నామనే భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి గ్రామానికి ప్రత్యేక సమస్యలు ఉంటాయని.. ఈ నేపథ్యంలో రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతో ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, విత్తనాలు, ఎరువులు, సీసీఆర్సీ కార్డులు, పంట రుణాలు.. ఇలా ప్రతి అంశానికి సంబంధించి రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎక్కడా ఎరువుల కొరత లేదని.. బయోమెట్రిక్ ఆధారిత ఆన్‌లైన్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది, శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే ఎరువులు, పురుగుముందులు వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్టతో భూసారం పెరుగుతుందని..అదేవిధంగా ప్రకృతి సేద్య విధానాలను కూడా అనుసరించాలని సూచించారు. గుంటుపల్లిలో ప్రధానంగా బీపీటీ 5204, ఎంటీయూ 1318, ఎంటీయూ 1262, పీఎల్ 1100 రకాలు పండిస్తున్నారని.. వరికి సంబంధించి మొదటి దఫా యూరియా గుళికలు వేసి తర్వాత రెండు, మూడు విడతల్లో నానో యూరియాకు ప్రాధాన్యమివ్వాలని.. దీనివల్ల దాదాపు 50 శాతం ఎరువు ఆదా అవడమే కాకుండా సామర్థ్యమూ పెరుగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటికే 39 వ్యవసాయ డ్రోన్లు అందించామని, ఇక్కడ కూడా అవసరం మేరకు డ్రోన్లను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమం లక్ష్యంగా హైటెక్ అగ్రికల్చర్, ప్రెసిషన్ అగ్రికల్చర్, మార్కెట్ లింక్డ్ అగ్రికల్చర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. సాగు పరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్నా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ (91549 70454) అందుబాటులో ఉందని.. కాల్ చేసి సమాచారమిస్తే వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి వదంతులు నమ్మొద్దన్నారు. ఎరువులను అధిక ధరలకు అమ్మినా, కృత్రిమ కొరత సృష్టించినా సంబంధీకులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు.

**ఉద్యాన పంటలతో సిరుల పంట:**కేవలం వరికి మాత్రమే పరిమితం కాకుండా ఉద్యాన పంటల సాగు దిశగా కూడా ముందుకు సాగాలని.. ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా పండ్ల, పూల తోటల సాగు చేపట్టి రెండు నుంచి మూడు రెట్ల అధికా ఆదాయం పొందొచ్చని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. తాజా సమావేశంలో రైతులు తమ దృష్టికి తెచ్చిన వీటీపీఎస్ కాలుష్యం, గ్రీన్ బెల్ట్ వంటి వాటిపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.కార్యక్రమంలో గుంటుపల్లి సర్పంచ్ భూక్యా కవిత, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఏడీ శ్రీనివాసరావు, టెక్ ఏవో వాసుదేవ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి యడవల్లి రజని, పీఏసీఎస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, స్థానిక ప్రగతిశీల రైతులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి, స్మార్ట్ మీటర్లను తొలిగించాలి.

## వామపక్ష పార్టీల డిమాండ్.



**జగ్గయ్యపేట ఆగష్టు 5 (వార్తప్రభ)**వామపక్షాల ( సిపిఎం, సిపిఐ) ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను తొలగించాలని కోరుతూ మండలంలో చిల్లకల్లు, జగ్గయ్యపేట ఆటోనగర్, పట్టణంలోని విద్యుత్ కార్యాలయాల వద్ద మంగళవారం మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి, జగ్గయ్యపేట సిపిఐ పార్టీ ఏరియా కార్యదర్శి ఎ శివాజీ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో దోపిడీకి ఆస్కారం కలిగించే విధంగా ఆదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారు. మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లకు ఒప్పందాలు చేసుకుని, అదాని సంస్థకు టెండర్లను కట్టబెట్టి, భారీ కుంభకోణానికి పాల్పడింది. అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారు. ఆనాడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన మీరు, ఈనాడు మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వటంతోపాటు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను రద్దు చేయకుండా వాటిని కొనసాగించడం రాష్ట్ర ప్రజలను నమ్మకద్రోహం చేయడమే అవుతుంది అన్నారు. విద్యుత్ భారాలను తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కానీ సంవత్సరంలో 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు ఛార్జీలను అదనంగా మోపారు. మొత్తం 4రకాల సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఎ) వసూలు చేస్తున్నారు. దీనితో బిల్లులు అధికంగా వస్తున్నాయి. స్మార్ట్మటర్లు బిగించిన అనంతరం షాపులు, చిన్నపరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి 10రెట్లు ఛార్జీలు పెరిగాయి. మీటర్లకు అయ్యే ఖర్చు రూ.10వేల నుండి 17వేల వరకు దశలవారీగా వినియోగదారులమైన మాపైనే మోపడం మరింత దారుణం. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధికరేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయం. ప్రీపెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుంది. కరెంట్ బిల్లులు ఆన్లైన్లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారితనం ఉండదని మనవి చేస్తున్నాము. అందుకే అదానీ స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. మాఇంటికి స్మార్ట్ మీటర్ బిగించడాన్ని మేము వ్యతిరేకస్తున్నాము. పాత మీటర్లనే కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతినే అమలు చేయాలని, గృహాలకు స్మార్టోమీర్లు పెట్టవద్దని, షాపులు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, సర్దుబాటు ఛార్జీలు పూర్తిగా రద్దు చేసి బిల్లులు తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు షేక్ గౌస్ మియా, కె లింగారావు, రావెళ్ల శేషు, వి వి రాంప్రసాద్, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల నరేంద్ర, దంతాల రాజేశ్వరి, కోట రవికుమార్, బాలు, డి భాస్కర్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, కరీం, భోగ్యం నాగులు, కె మధు, రాణి తదితరులు పాల్గొన్నారు.

# పేదల రక్త మాంసాలతో సొమ్ము చేసుకున్న దొంగలందరూ జైలుకు వెళ్లక తప్పదు

● జగన్ స్కాముల కోసమే స్కీములు పెట్టాడు. ● నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశాడు ● మద్యం కుంభకోణంలో త్వరలో పెద్ద తలలు బయటకు వస్తాయి? ● పేదల రక్త మాంసంతో కోట్లు దోచుకున్నారు... ● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్...

**అమరావతి ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)** జగన్ అండ్ కో లిక్కర్ స్కామ్ లో అడ్డంగా దొరికిపోయాడని జగన్ రెడ్డి లిక్కర్ స్కాం తీగలాగితే తాడేపల్లి డొంక కదులుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆరోపించారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణం లో దేశంలోనే అతి పెద్ద లిక్కర్ స్కామ్ అని అన్నారు జగన్ మద్యం స్కాం బోఫోర్స్ స్కామ్ కంటే ప్రమాదకరమైందని ఆయన విమర్శించారు. పేదల కష్టాన్ని కరెంట్ కట్టలుగా మార్చుకొని డెన్ లలో దాచుకున్నాడని ఆయన ఆరోపించారు. గత 5 ఎండల్లో జగన్ స్కాముల కోసమే స్కీములు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు. నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశాడని నాసిరకం మద్యంతో భారీ స్కాంకు పాల్పడ్డాడని ఆయన ఆరోపించారు. తన స్వార్థం కోసం ప్రజల ప్రాణాలతో జగన్ చలగాటమాడని ఆయన విమర్శించారు వైసిపి నేతలు తప్పులు చేయలేదని అనడం జగన్ కుట్ర రాజకీయాల్లో భాగమేనని ఆయన అన్నారు. దేశంలోనే ప్రకంపనలు రేపిన ఢిల్లీ ఛత్తీస్ గడ్ లిక్కర్ స్కాం కంటే పది రెట్లు ఎక్కువ ఆంధ్రప్రదేశ్ లోని మద్యం కుంభకోణం మని ఆయన తెలిపారు. మద్యం తయారీ కంపెనీలను తన గుప్పెట్లో పెట్టుకుని కమిషన్లు ఇచ్చి కంపెనీలకు మాత్రమే ఆర్డర్లు కట్టబెట్టి 3.500 కోట్లు కొల్లగొట్టారని ఆయన ఆరోపించారు. మద్యం కంపెనీల నుంచి కమిషన్లు వసూలు చేయడానికి ఏడు అంచల వ్యవస్థను అమలు చేశారని డిస్టలరీల నుంచి నగదు రూపంలో ముడుపులు సేకరించి దాచేందుకు మద్యం మాఫియా డాన్ లను ఏర్పాటు చేశారని ఆయన ఆరోపించారు. కల్తీ మద్యం అమ్మి వేల మంది ప్రాణాలు హరించి లక్షల మందిని అనారోగ్యాలతో ఆసుపత్రులకు చేర్చిన సొమ్ములో 12 అట్టపెట్టెల్లో దాచిన 11 కోట్ల రూపాయల కేవలం 0.001 శాతం మాత్రమే అని ఆయన అన్నారు. మద్య మాఫియా దాచిన మొత్తం సొమ్ము బయట పెడితే అట్టపెట్టెలు సరిపోవు అని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే కేసిరెడ్డి కలెక్షన్ గ్యాంగ్ సభ్యుడైన పురుషోత్తం ఏ 40 ఇచ్చిన సమాచారంతో నేడు కాచారంలోని సులోచన షార్ప్ గెస్ట్ హౌస్ లో మరొక డాన్ వెలుగులోకి వచ్చిందని ఆయన తెలిపారు. వైసిపి ముఠా అవినీతి సొమ్మును దాచటానికి విద్య సంస్థలైన వర్తమాన్ ఇంజనీరింగ్ కళాశాలను అడ్డాగా ఉపయోగించడం దారుణం అన్నారు రాజ్ కేసు రెడ్డి చాణిక్య ఆదేశాలతో 2024 జూన్ లో వినయ్ సహాయంతో వరుణ్ 11 కోట్ల నగదును 12 అట్టపెట్టెల్లో ఆఫీస్ ఫైళ్ల పేరుతో వర్ధమాన్ కళాశాల స్టోర్ రూములో బియ్యం బస్తాల మధ్య దాచాడని ఆయన ఆరోపించారు. రాజ్ కేసి రెడ్డి తీగల విజయేంద్ర రెడ్డి ఉపేంద్ర రెడ్డి చాణిక్యతో సహా నిధులు వర్తమానం కళాశాలలో సమావేశమై లిక్కర్ స్కాం ప్రణాళికలు రచించారని ఆయన ఆరోపించారు. కంపెనీల నుంచి వచ్చిన సొమ్మును వర్తమాన్ కళాశాల వెనక్కు చేర్చి బాధ్యతను ఏ 7 అవినాష్ రెడ్డి ఏ 40 వరుణ్ పురుషోత్తంలకు అప్పగించారని ఆయన ఆరోపించారు. నగదు భద్రపరిచే బాధ్యతను వద్దమాను కళాశాల చైర్మన్ తీగల విజేందర్రెడ్డి తమ నమ్మకం ఉంచుడైన విజేందర్ రెడ్డికి అప్పగించారని ఆయన ఆరోపించారు. విజేందర్ రెడ్డి ఉపేందర్ రెడ్డిల పాత్రలపైన సిట్ పూర్తి విచారణ చేసి వారిన అరెస్ట్ చేయాలి ఎన్నికల సమయంలో అట్టపెట్టెలు తరలించిన వేలకోట్లు బయటకు తీయాలని అని ఆయన డిమాండ్ చేశారు. ఈమద్యం కుంభకోణంలో సూత్రధారులు పాతరధార్ల ఆస్తులను జప్తి చేసి నష్టపోయిన కుటుంబాలకు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిట్ దర్యాప్తు లోతుకు వెళ్లే కొద్దీ సంచలన విషయాలు వస్తున్నాయన్నారు పేదల రక్త మాంసాలతో కోట్లు



దోచుకున్నారని ఆ పాపం ఊరికే పోతుందా అని ఆయన అన్నారు. పేదల రక్తం మాంసాలతో సొమ్ము చేసుకున్న దొంగలందరూ జైలుకు వెళ్లక తప్పదని ఆయన జోష్యం చెప్పారు.

# జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**జగ్గయ్యపేట ఆగష్టు 5 (వార్తప్రభ)**పట్టణం లో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ను మంగళవారం నాడు శ్రీ రేణుకమ్మ వారి గుడి వద్ద ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ ప్రారంభించినారు. ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య,కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం.సభాధ్యక్షులుగా రంగాపురం రాఘవేంద్ర మున్సిపల్ చైర్మన్.వార్డు కౌన్సిలర్స్ సంగెపు బుజ్జి , ఇర్రి నరసింహారావు , కన్నెబోయిన రామలక్ష్మి ,గొట్టే నాగరాజు, నకరికంటి వెంకట్,పేరం సైదేశ్వర రావు మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ ,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గింజుపల్లి రమేష్, ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకటనరసింహారావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎండి ఎంజీఆర్ చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ కంచర్ల శ్రీనివాస్, చైర్మన్ ఆపిరాన్ హెల్త్ కేర్, ఎండి కంచర్ల అనిత, డాక్టర్ కృష్ణ ప్రసాద్ చైర్మన్ బెంగుళూరు హాస్పిటల్, డాక్టర్ పి శ్రీనివాస్ సిబార్ దంత వైద్య కళాశాల గుంటూరు,వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ సురేష్ ,డిఎంహెచ్వో శ సుహాసిని, వాగ్దేవి కళాశాల బిఎస్సి నర్సింగ్ విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, మెప్మా ఆర్పీలు, ఫౌండేషన్ వాలంటీర్ లు పాల్గొని ఈ శిబిరంలో విశేష సేవలు అందించారు. ఈ కంటి వైద్య విభాగంలో మొత్తం 197 మంది పరీక్షలు చేయగా అందులో శుక్లం ఉన్నవారు 38 మంది, పొరలు ఉన్నవారు 14 మంది , కళ్ళజోడు అవసరమైన వారు 197 మంది మరియు జనరల్ వైద్య విభాగంలో 108 మంది, బీపీ షుగర్ రక్త పరీక్షలు ఈసీజీ ఎక్రే పరీక్షలు చేయబడి ఉచితంగా మందులు అందచేసి మరియు దంత పరీక్షలు చేయించుకున్న 30 మందికి ఉచితంగా మందులు అందించబడినవి. 15, 16,18 వార్డులలో మొదటిరోజు మొత్తం 335 మంది వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.

# విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించి స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు

**కోడూరు విద్యుత్ శాఖ కార్యాలయంలో వినతి పత్రం అందించిన ప్రజాసంఘాల ఐక్యవేదిక...**



**కోడూరు, ఆగష్టు 5 (వార్తా ప్రభ) :**విద్యుత్ భారాలను తగ్గిస్తానని హామీ ఇచ్చి అధికారం వచ్చాక ప్రజలను ఇలా ఇబ్బంది పెట్టడం సమంజసమా అని ప్రజాసంఘాల ఐక్యవేదిక ద్వారా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కోడూరులోని విద్యుత్ శాఖ కార్యాలయంలో మంగళవారం ప్రజా సంఘాల నాయకులు విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించి మా ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోపిడికి ఆస్కారం కలిగించేలా ప్రతి ఇంటికి అదా నీ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ఇప్పటికే వ్యాపార వాణిజ్య సంస్థలతో పాటు పరిశ్రమలకు కూడా బిగించారు. ఇప్పుడు పట్టణాల్లో ఇళ్లకు బిగిస్తున్నారు స్మార్ట్ మీటర్లు బిగించిన అనంతరం షాపులు, చిన్న పరిశ్రమలకు రెండు మూడు రెట్లు చార్జీలు పెరిగాయని అన్నారు. ట్రూ అప్ సర్దుబాటు చార్జీల పేరిట పెంచిన విద్యుత్ ఛార్జీల భారాలను తగ్గించాలని అదానీ స్మార్ట్ మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని, పాత మీటర్లనే కొనసాగిస్తూ పాత రీడింగ్ పద్ధతినే అమలు చేయాలని గృహాలకు స్మార్ట్ మీటర్లను పెట్టొద్దని షాపులు, సంస్థలకు, ఇళ్లకు పెట్టిన స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై సమ ఆలోచన చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆవుల బసవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోలాబత్తిన మోహన్ రావు, మత్స్య కార్మిక సంఘం నాయకులు కోప్పనాతి తాతయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోలినాయుడు, రైతు కూలీ సంఘం నాయకులు సింగోతు నాగేంద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాగితాల సుదర్శన్, రైతు సంఘం రేపల్లె యోగ ప్రకాష్, జొన్నలగడ్డ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# చిరమనలో శ్రీ పోలేరమ్మ ను దర్శించుకున్న మంత్రి ఆనం





**అనుమసముద్రంపేట ఆగస్టు 05 (వార్తాప్రభ)** ఏఎస్ పేట మండలంలోని చిరమణ గ్రామంలో రెండు రోజుల క్రితం శ్రీ పోలేరమ్మ తల్లి శిలా ప్రతిష్ట కుంభాభిషేకం మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ మేరకు మంగళవారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.టిడిపి నియోజకవర్గ నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి గ్రామ నాయకులు కాటంరెడ్డి నరసింహారెడ్డి గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి మంత్రి ఆనం విచ్చేశారు.ఈ సందర్భంగా పూజారులు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.శ్రీ పోలేరమ్మ అమ్మవారి ప్రాచీనత గ్రామ దేవతగా ఆమెకు ఉండే విశిష్టత గ్రామ అభివృద్ధిలో ఆధ్యాత్మికతను ఉన్న ప్రాధాన్యతను ఆనం రామ నారాయణ రెడ్డికి వివరించారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల క్రితం చిరమన గ్రామంలో జరిగిన శ్రీ పోలేరమ్మ తల్లి శిలా ప్రతిష్ట కార్యక్రమం జరిగిందని కొన్ని అనివార కారణాలవల్ల రాలేకపోయాను అని తెలిపారు.అయితే మంగళవారం నాడు గ్రామంలోని పోలేరమ్మ తల్లి రూపాన్ని దర్శించుకుని ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు.గ్రామ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ ని శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల శ్రీహరి నాయుడు మండల నాయకులు ఏలూరి మాలాద్రి నాయుడు షేక్ జిలాని భాష గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 108 బిందెల పవిత్ర జల అభిషేకం నిర్వహించిన తెలుగు రైతన్నలు



**విస్సన్నపేట ఆగష్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలోని కొర్లమండ గ్రామంలో శ్రీదాసాంజనేయ స్వామి వారి ఆలయంలో వర్షాలు భారీగా కురవాలని ప్రత్యేక పూజలు జరిపి 108 బిందెల పవిత్ర జలఅభిషేకం నిర్వహించినట్లు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కౌటూరి రాజా చంద్రమౌళి( రాజా) తెలియజేశారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర0 దక్షిణాయన0 వర్ష ఋతువు శ్రావణమాసం శుక్లపక్షం ఏకాదశి మంగళవారం సందర్భంగా వేద పండితులు నిర్వహించిన బ్రహ్మ ముహూర్తంలో శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో రైతు కుటుంబాలు వందలాదిమంది పవిత్ర జలతర్పణ కార్యక్రమాన్ని 108 బిందెలతో భక్తిశ్రద్ధలతో నిర్వహించామన్నారు. పూజ అనంతరం స్వామి వారికి హారతులిచ్చి తీర్థ ప్రసాదాలు అందుకున్నట్లు చెప్పారు.

# మంత్రి ఆనం చైర్మన్ అజీజ్ ఆదేశాలతో గోడ తొలగింపు పరిశీలన





**అనుమసముద్రంపేట ఆగస్టు 05 (వార్తాప్రభ)** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి పెద్ద దర్గా నుండి చిన్న దర్గాలు ముస్లిం స్మశాన వాటికకు వెళ్లే గతంలో ఉన్న పురాతన మార్గాన్ని దర్గా గత పాలకుడైన మాజీ ముతవల్లి కావాలని దురుద్దేశంతో మూసేసిన సంగతి తెలిసిందే స్థానికులు భక్తుల సౌకర్యం కొరకు ఆ మార్గాన్ని పునరుద్ధరించాలని స్థానిక మైనారిటీ సోదరులు మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి వక్ఫ్ బోర్డు చైర్మన్ హాజీ షేక్ అబ్దుల్ అజీజ్ కు విన్నవించడంతో ఈనెల 1వ తేదీ శుక్రవారం వక్ఫ్ బోర్డ్ చైర్మన్ పరిశీలించారు.అడ్డుగోడ తొలగింపు వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి నివేదిక తేవాలని కసుమూరు దర్గా ఈవో షేక్ షరీఫ్ ను ఆదేశించడంతో ఆయన మంగళవారం సంబంధిత ప్రాంతాన్ని గోడను పరిశీలించారు.స్థానికంగా దీనిపై వ్యక్తమవుతున్న అభ్యంతరాలు స్థానికులు భక్తుల అవస్థలను పరిశీలన అధికారి నమోదు చేసుకున్నారు.ధార్మిక ప్రదేశాల మధ్య ఉన్న అనుసంధాన మార్గాన్ని చైర్మన్ సూచనలతో త్వరలో తొలగిస్తామని పరిశీలన అధికారి షేక్ షరీఫ్ తెలిపారు.అలాగే ఈ దర్గాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు వక్ఫ్ బోర్డు చైర్మన్ కంకణం కట్టుకొని ఉన్నారని 3 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని.దర్గాలో ప్రస్తుతం ఉన్న పాత కట్టడాలను తొలగించి వాటి స్థానంలో నూతన భక్తుల వసతి గృహాలు షాపింగ్ కాంప్లెక్స్ టాయిలెట్స్ మద్రాసా తో పాటు నూతనంగా డిజిటల్ మ్యాపింగ్ చేసేందుకు చైర్మన్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నార న్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి భర్త మైనారిటీ నాయకుడు షేక్.జిలాని భాష తెలుగుదేశం పార్టీ మండల కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్.రహమత్ నవాజ్ దర్గా అకౌంటెంట్ షేక్ ఖాజా హుస్సేన్ దర్గా సిబ్బంది స్థానిక మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫర్ పై వెళుతున్న విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను సన్మానించిన కూటమి నాయకులు.



**కైకలూరు ఆగష్టు 5 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు మండలం,రాచపట్నం గ్రామ సచివాలయం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా 5 సం ॥ చేసి ట్రాన్స్ఫర్ అయి వెళుతున్న సందర్బంగా ఘంటసాల ధర్మతేజ ను ఘనంగా సత్కరించిన కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్,గ్రామ సర్పంచ్ అల్లూరి మంగారవు,టీడీపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వాసిపల్లి సతీష్ ఖన్నా,అందుగల వెంకటరత్నం. ఈ సందర్బంగా విజయ్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముకయిన రైతులను గౌరవించడం వారికి ప్రతీ విషయాన్ని వివరించడంలో మరియు సమయానికి,విత్తనాలు, ఎరువులు, రైతు భరోసా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం విషయంలో రైతులకు ఎంతో సేవ చేసి ధర్మాతేజకు రైతులందరి అశీసులుంటాయని అన్నారు.

# జర్నలిస్టులందరికీ నూతన అక్రిడిడేషన్లు తక్షణమే మంజూరు చేయాలి.

**తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన కైకలూరు నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సభ్యులు**



**కైకలూరు ఆగష్టు 5 (వార్తా ప్రభ)** అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేసి,ప్రమాద బీమా పాలసీని వెంటనే పునరుద్ధరించాలని ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) మరియు కైకలూరు నియోజకవర్గం ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కోర్కెల దినోత్సవాన్ని పురస్కరించుకుని కైకలూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఏవి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం కైకలూరు తాసిల్దార్ ఇబ్రహీం కి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు ఇస్తున్న ఆక్రిడిడేషన్ల మంజూరు విషయంలో ప్రభుత్వం వాయిదాలు వేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నిబద్ధతతో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ లను మంజూరు చేసి ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల మంజూరు విషయంలో రెన్యువల్ విధానానికి ఇప్పటికైనా స్వస్తి పలకాలని కోరారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నప్పటికీ నూతన అక్రిడిడేషన్ లను మంజూరు చేయకపోవడం దురదృష్టకరమన్నారు.రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీలలో జర్నలిస్ట్ యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణమే పునరుద్ధించాలన్నారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తానన్న కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీను నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు.విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పెన్షన్ పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఏలూరు జిల్లా జాయింట్ సెక్రటరీ పెద్ది సురేష్, జిల్లా సామ్నా కార్యదర్శి కురెళ్ళ కిషోర్,జిల్లా కార్యవర్గ సభ్యులు భాష్యంబోయిన.శ్యామలరాజు,నరహరశెట్టి శ్యాంబాబు,సీనియర్ పాత్రికేయులు వాసే పౌల్ రాజు, మోరు సుబ్రహ్మణ్యం, మహ్మద్ ఇక్బాల్,జి దుర్గారావు,గున్నం రామకృష్ణ, మత్తె రాజేష్,బి.సీతారామయ్య, వాసు,అబ్రహం,కిశోర్,బి.శ్రీనివాసరావు,అనిల్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# పురావస్తు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**త్వరలో అన్ని విభాగాల సమన్వయంతో పురావస్తు భూముల సర్వే**

**పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్రావు**





**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 5 (వార్తా ప్రభ ప్రతినిధి):** త్వరలోనే పురావస్తు, రెవెన్యూ సంయుక్త సర్వే నిర్వహించి పురావస్తు భూములు, చారిత్రక కట్టడాలను పరిరక్షిస్తామని పురావస్తు శాఖ విజయవాడ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. కొండపల్లి పోరాట సమితి అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ విజ్ఞాపన మేరకు పట్టణంలో కబ్జాకు గురువుతున్న పురావస్తు రక్షణ గోడ, భూములు, కందకాలను మంగళవారం ఆయన పరిశీలించారు. గతంలో పురావస్తు భూములు 16.89 ఎకరాలు పరి రక్షించాలని లోక్ అదాలత్ లో ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీనిపై కలెక్టర్, తహసీల్దార్ కు లేఖ రాసినట్లు చెప్పారు. సర్వే జరిగితే ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందన్నారు. పోరాట సమితి అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ మాట్లాడుతూ చారిత్రాత్మక కట్టడం ముందు స్థలాన్ని కబ్జా చేసిన అక్రమార్కులు తమదని చెప్పడం దుర్మార్గమన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ శాఖల్లో చలనం లేదని విమర్శించారు. వందల ఎకరాల పురావస్తు భూములను డాక్టర్ వై.వి.రావు కబ్జా చేశాడని ఆరోపించారు. కొండపల్లి చరిత్రకు ఆనవాళ్లుగా ఉన్న పురావస్తు కట్టను సైతం తవ్వేసి భారీ ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. దీనివల్ల కొండ నుంచి వచ్చే వరదతో ఆ ప్రాంతంలోని 150 కుటుంబాలు ముంపునకు గురవుతున్నాయన్నారు. ఉత్తరం వైపు మరో దారి కోసం అదే కట్టను తవ్వేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికైనా పురావస్తు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి కబ్జాకు గురైన భూములను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో పురావస్తు శాఖ దీపక్, స్థానికులు పాల్గొన్నారు.

# బిడ్డలకు తల్లిపాలు శరణ్యం




**పెదన ఆగస్టు 05:(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచ తల్లిపాల వారోత్స వాలు సందర్భంగా పెదన మండలంలోని చెన్నూరు గ్రామ అంగన్ వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరిగాయి ప్రతి సంవత్సరం ఆగస్టు?1 నుండి 7 వరకు ప్రపంచవ్యాప్తంగా జరుగుతుంది. 1992లో ప్రారంభించి అంతర్జాతీయ కార్యక్రమంగా రూపు దిద్దుకుంది. శిశువుల ఆరోగ్యం మాతృ ఆరోగ్యం రోగనిరోధక శక్తి భావోద్వేగ బంధం ఆహార భద్రత వంటి అంశాలపై దృష్టి పెట్టబడింది.అందరూ ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు సాధ్యమైనంత వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాల్సిందిగా పలువురు అంగన్వాడీ కార్యకర్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పార్వతి గీత కుమారి సుజాత విజయలక్ష్మి పాల్గొన్నారు.అలాగే పట్టణంలోని నాలుగు ఐదు ఆరు వార్డులకు సంబంధించి కూడా తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో 8వ వార్డు సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాజా 6 వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యుమ్ సూపర్వైజర్ పిట్ల కల్పవల్లి తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా కొండపల్లి!

● సమష్టి కృషితో లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి ● ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పెండింగ్ పనులపై దృష్టిపెట్టండి ● ఆర్చ్ పనులను సత్వరం ప్రారంభించి పూర్తిచేయండి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** రాష్ట్రంతో పాటు దేశ, విదేశాలలో ప్రత్యేక గుర్తింపు పొందిన కొండపల్లి బొమ్మల ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా, భవిష్యత్తు తరాలకు వారసత్వ సంపదగా అందించేలా చేపట్టిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి వీలైనంత త్వరగా పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని.. కొండపల్లిని ఒక మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా మార్చడానికి సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం కలెక్టరేట్‌లో కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ), యంగ్ ఇండియన్స్ (వైఐ) అమరావతి చాప్టర్.. కొండపల్లిని మోడల్ గ్రామీణ సృజనాత్మక ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి పనిచేసేందుకు ముందుకొచ్చాయి. ఈ ఆర్థికేతర భాగస్వామ్యం కొండపల్లి బొమ్మలకు కొత్త వైభవం తేవడంతో పాటు యువత నేతృత్వంలోని కొత్త ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన, బ్రాండింగ్, ఎస్‌హెచ్‌జీ వ్యవస్థాపకత వంటి వాటికి ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సృజనాత్మక పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు వీలవుతుందన్నారు. కొండపల్లి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో కళాత్మక సౌందర్యం ఉట్టిపడేలా మ్యూరల్ పెయింటింగ్స్ పనులు పూర్తయ్యాయని.. మిగిలిన సుందరీకరణ, ఆర్చ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మల చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క ప్రాచుర్యాన్ని, బొమ్మలకు సంబంధించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను తీర్చిదిద్దుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సమావేశంలో టూరిజం విజయవాడ హబ్ రీజనల్ డైరెక్టర్ వైవీ ప్రసన్నలక్ష్మి, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, టూరిజం కన్సల్టెంట్ సాహితి, ఏపీటీడీసీ డీఈ కుమార్, ఏపీటీఏ, వైఐ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే కొత్త అక్రిడేషన్ కార్డులు

● సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ● ఏపీయూడబ్ల్యూజే నాయకులకు మంత్రి హామీ





**విజయవాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** అతి త్వరలోనే రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన ప్రక్రియ అంతా పూర్తయిందని, రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకొని కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నాడు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే జరిగింది. ఈ సందర్భంగా విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి పార్థసారధిని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరు శివ రాష్ట్ర నాయకులు ఏడుకొండలు పలువురు జర్నలిస్టులు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ తమ ప్రభుత్వం జర్నలిస్టుల విషయంలో పూర్తి సానుకూలతతో ఉందని, జర్నలిస్టుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూల దృక్పథంతో ఉన్నారని, సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలో దీనికి సంబంధించి తుది నిర్ణయం తీసుకోబోతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన అక్రిడేషన్లను ఇప్పటివరకు ఎన్డీఏ ప్రభుత్వం పొడిగిస్తూ వస్తుందని, ఇప్పటికైనా కొత్త అక్రిడేషన్స్ను మంజూరు చేయాలని మంత్రి పార్థసారథి దృష్టికి యూనియన్ నాయకులు తీసుకెళ్లారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, విశ్రాంతి జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ,ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి సమర్పించిన వినతి పత్రంలో యూనియన్ నాయకులు పేర్కొన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

**అన్నీ పరిష్కరిస్తాం...మంత్రి సత్యకుమార్**

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి ఎన్డీఏ ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, యూనియన్ రాష్ట్ర నాయకులు ఏడుకొండలు ఆధ్వర్యంలో మంత్రి సత్య కుమార్ కు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే జర్నలిస్టులు అక్రిడేషన్ల అంశానికి సంబంధించి తుది నిర్ణయం తీసుకున్నారని, రేపు మంత్రివర్గ సమావేశంలో దీనిపైన అధికారికంగా ప్రకటిస్తారని అన్నారు. జర్నలిస్టుల విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి సానుకూలతతో ఉందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలకు అతి చేరువగా వాట్సప్ గవర్నెన్స్

● ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమం 'వాట్సప్ గవర్నెన్స్'. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, వినతులను సులభంగా అధికారులకు చేరవేయవచ్చు మరియు వివిధ ప్రభుత్వ సేవలను వాట్సాప్ ద్వారా పొందవచ్చు అని ప్రభుత్వ విప్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక గాంధీ సెంటర్ నుంచి మెయిన్ బజార్ వరకు నిర్వహించిన వాట్సాప్ గవర్నెన్స్ ర్యాలీలో మున్సిపల్ చైర్పర్సన్ మండల కృష్ణకుమారి దేశం పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రాము, కాసర్ల లక్ష్మీనారాయణ తదితర నాయకులు మరియు మండల రెవెన్యూ అధికారి నూతక్కి సురేష్, మున్సిపల్ కమిషనర్ లోవరాజులతో కలిసి తంగిరాల స్వామి పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య ఆశయాలకు కట్టుబడి, పాలనను ప్రజల వద్దకే తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలు తమ ఇంటి నుంచే 161 రకాల పౌర సేవలను పొందవచ్చు. ఇది పారదర్శక, సమర్థవంతమైన పాలనకు ఒక మైలురాయి," అని అన్నారు. ర్యాలీలో ప్రజలు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొని, 'మన మిత్ర' పేరుతో ప్రారంభమైన ఈ కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా, వాట్సాప్ గవర్నెన్స్ కోసం కేటాయించిన అధికారిక నంబర్ 9552300009 ద్వారా సేవలను ఎలా పొందాలో ప్రజలకు తెలియజేశారు. మరోమారు ప్రజలను ఉద్దేశించి, "ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో మన ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరుతున్నాను," అని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజల్లో వాట్సాప్ గవర్నెన్స్ పట్ల ఉత్సాహం మరియు అవగాహన పెరిగింది, ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క ప్రజాకేంద్రిత విధానానికి నిదర్శనంగా నిలిచింది.

# ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు విజయ వంతం



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెనుగంచిప్రోలు మండల శాఖ సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ రెండవ రోజు మంగళవారం విజయవంతంగా ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ ప్రైమర్, మండల కార్యవర్గ సభ్యులు చాగర్ల రామారావు , అధ్యక్షులు పాము నాగేశ్వరరావు, నల్లపునేని సుబ్రహ్మణ్య స్వామి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ ప్రైమర్ మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన నాలుగు డి ఏ బకాయిలను చెల్లించాలని, సంపాదితసెలవుల నగదు బకాయిలను సత్వరమేవిడుదల చేయాలని, అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఈ హెచ్ ఎస్ ద్వారా అన్ని రకాల జబ్బులకు వైద్య సౌకర్యాలు కల్పించాలని, నూతన పిఆర్సి కమిషన్ నియమించాలని, యాప్ల భారాన్ని తగ్గించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు.

# త్రాగునీటి సమస్యపై సత్వర చర్యలు చేపట్టాలి

-అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 129 – సూరారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలవాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి మంజీరా నీటి సరఫరా, త్రాగునీటి సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... రోజురోజుకు విస్తరిస్తున్న నగరానికి, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచి నీరు అందించేలా, త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అనంతరం జలమండలి అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే.... ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గతంలో మాదిరిగా నీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ యూత్ అధ్యక్షులు దొడ్ల శ్రీనివాస్, సంక్షేమ సంఘాల సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, దారం శివ గుప్తా, యాదయ్య గౌడ్, బషీర్, సురేష్ బాబు, సురేష్, చంద్రశేఖర్, అమృత, లత, లక్ష్మీ, రమేష్, మహేష్, సత్తి, సదానందం, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పి4 తో పేదల జీవితాల్లో వెలుగులు



**కంకిపాడు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పి4 విధానం వల్ల పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి యలమంచిలి భార్గవ్ రామ్ అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం శ్రీ విద్యానికేతన్ పాఠశాలలు చదువుతున్న మైకేల్ కు పాఠశాల ఫీజు నిమిత్తం భార్గవ్ రామ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజా సేవలో ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్, యువ నాయకులు బోడె వెంకట్రామ్ స్ఫూర్తితో సామాజిక సేవ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. నా వంతుగా పి4 పథకానికి సహాయం చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ కాకుమాను రమేష్, టిడిపి నాయకులు ఏనుగు జయ, తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపురం నిర్మాణం కొరకు రు॥ 10,116/- విరాళం



**గుడివాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** స్థానిక బంటుమిల్లి రోడ్డు లో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఐదంతస్తుల రాజగోపురం పనులు పున ప్రారంభం జరిగి ఉన్నందున సదరు రాజగోపురం నిర్మాణం నిమిత్తము గుడివాడ పట్టణ వాస్తవ్యులు తోట హరి ప్రసాద్ అనుపమ దంపతులు చి॥ జ్ఞాన శశాంక్ 10,116/- విరాళముగా ఇచ్చి యున్నారు అని కార్యనిర్వాహణాధికారి కె.వి. గోపాల రావు ఒక ప్రకటనలో తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు పట్టపు చిన్నా, తుంపూడి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పరమావధి కావాలి - ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవికుమార్ జన్మదినోత్సవ వేడుకలు సామాజిక సేవా కార్యక్రమాలతో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి చేయూత సంస్థ కార్యదర్శి అలీమ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ప్రత్యేక అతిథులుగా ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్వీఎస్ రావు, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన, లంక సాయిబాబు వనమాడి మోహన్ తదితరులు పాల్గొన్నారు. తొలుత స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కొండబాబుతో పాటు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్ ఎస్వీఎస్ రావు లాంచనంగా ప్రారంభించారు. 16 సైకిల్లను పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ రాజశేఖర్ ప్రారంభించారు. 3 అంబులెన్స్ సర్వీస్ను ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రారంభించారు. మహిళలకు ఉపాధి నిమిత్తం కొత్త కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా అతిథులు చేతుల మీదుగా అందజేశారు. పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రముఖుల చేతుల మీదుగా సుమారు 80 మందికి అందజేశారు. రోటరీ డిస్ట్రిక్ట్ తరపున విద్యార్థులందరికీ నోటు పుస్తకాలను రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ జన్మదినోత్సవ వేడుకలు సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించుకోవడం గొప్ప విషయంగా కొనియాడుతూ చేయూత రవి స్థాపించిన సంస్థ మరింతగా వృద్ధి చెందాలన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించడం బాధ్యతగా భావించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పి ఫోర్ బంగారు కుటుంబ కార్యక్రమంలో భాగస్వావలసిందిగా ఆయన పిలుపునిచ్చారు . ఆర్భాటాలకు పోకుండా నగదును సామాజి సేవకు ఖర్చు చేయడం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా చేయూత రవి ఉన్నారని కొనియాడారు. చేయూత సంస్థ నిర్వహణకు రోటరీ గోల్డెన్ జూబ్లీ భవనాన్ని అందజేయడం వల్ల ఎంతోమంది పిల్లలకు తద్వారా కుటుంబాలకు మేలు చేశారని నూతన భవన నిర్మాణానికి అవసరమైన స్థలం మంజూరు చేయడానికి తప్పక కృషి చేస్తామని అప్పటివరకు భవనాన్ని వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వవలసిందిగా డాక్టర్ రావు, డాక్టర్ గోపిలను ఎమ్మెల్యే కొండబాబు కోరారు. చేయూత సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ మాట్లాడుతూ చేయూత సంస్థ ద్వారా సమాజంలో అనాథలు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని నేడు 70 మంది దాకా ఆశ్రయం పొందుతున్నారని చెప్పారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అని ఉచితంగా సమకూర్చడం వల్ల మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఏర్పడిందని ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఎమ్మెల్యే కొండబాబు పి ఫోర్ పథకానికి చేయూత ఇవ్వాల్సిందిగా కోరారని అందులో భాగంగా నలుగురిని దత్తత తీసుకున్నట్లు ఆ పిల్లల సమక్షంలో చేయూత రవి అధికారికంగా ప్రకటించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 శాసనసభ నియోజకవర్గాలలో తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను ప్రతిరోజు నిర్వహిస్తున్నామని రవి వివరించారు.

# చందాపురంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న ఎం ఆర్ ఓ సురేష్ బాబు



**నందిగామ,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పట్టణ శివారు చందాపురంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూమిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని దేవస్థానం ఛైర్మన్ మరియు ఈవో హైకోర్టు ను ఆశ్రయించారు. డాక్యుమెంట్లను పరిశీలించిన కోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న తహాశీల్దార్ సురేశ్ బాబు మంగళవారం వాటిని నిలిపివేయించారు.కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రమాదకరంగా మారినటువంటి గుంతలు పూడ్చించిన టీ.డి.పి. నేత చింతల...



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో మెయిన్ రోడ్ లో డౌన్ సెంటర్ వద్ద ఉన్నటువంటి గుంతలు ప్రమాదకరంగా మారి వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నటువంటి విషయాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే చొరవ తీసుకొని ఆ గుంతలను ఆయన సొంత నిధులతో పూడ్పించడం జరిగినది..

# మాజీ సి.యం. ని కలిసిన యువ న్యాయవాది బత్తుల



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కృష్ణజిల్లా మరియు ఉమ్మడి గుంటూరు జిల్లాల లీగల్ సెల్ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మరియు వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు కుమారుడు యువ న్యాయవాది బత్తుల నవీన్ కుమార్...

# కానిస్టేబుల్ గా విజయం సాధించిన రంజిత్ కు అభినందనలు తెలిపిన తన్నీరు..



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలో కానిస్టేబుల్ గా ఎంపికైన పొన్నవరం గ్రామ అభ్యర్థి గొర్రెపాటి రంజిత్ ను అభినందించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఉద్యోగాల ఫలితాల్లో పెనుగంచిప్రోలు మండలం, పొన్నవరం గ్రామానికి చెందిన స్పోర్ట్స్ కోటాలో గొర్రెపాటి రంజిత్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన సందర్భంగా మంగళవారం వారి నివాసానికి వెళ్లి రంజిత్ ని శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు,వారితో పాటు రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ ఐటీ వింగ్ బండి రంజిత్, ఉప సర్పంచ్ గొర్రెపాటి లక్ష్మణ్ నారాయణ, గ్రామ వార్డ్ మెంబర్ గొర్రెపాటి కోటయ్య, గొర్రెపాటి రామయ్య, కుక్కమూడి దేవదానం, మార్కపూడి కృష్ణ తదితరులు అభినందించారు.

# సుపరి పాలన లో తొలి అడుగు లో భాగంగా కరపత్రాలు పంపిణీ



**పెనుగంచిప్రోలు,ఆగష్టు 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు భాగంగా ఇంటింటికి కార్యక్రమాన్ని 172వ బూత్ నందు కన్వీనర్ పెనుగొండ రామారావు జనసేన పార్టీ మండల అధ్యక్షులు తునికి పాటి శివా కి కరపత్రాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఆజాద్, చిట్టి మళ్ల గోపి, అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ మెంబర్ చల్లా గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188